ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త
శుక్రవారం 26, డిసెంబర్ 2025
16 పేజీలు


16వ పేజీలో...

## ఖమ్మంలో ఉత్సాహంగా 2కే రన్

ఖమ్మం డిసెంబర్ 25, ప్రభాతవార్త

భారత రాజకీయ యవనికపై చెరగని ముద్ర వేసిన ధ్రువతార, మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజపేయి 100వ జయంతి ఉత్సవాలను



# మావోయిస్టులకు.. భారీ ఎదురుదెబ్బ

## మావోయిస్టు అగ్రనేత గణేష్ హతం

16 లో..

**చర్ల, ప్రభాతవార్త :** ఒడిశాలోని భద్రతా దళాలు మావోయిస్టు వ్యతిరేక ప్రచారంలో గణనీయమైన కార్యాచరణ విజయాన్ని సాధించాయి. కంధమాల్ మరియు గంజాం జిల్లాల సరిహద్దు అటవీ ప్రాంతాలలో జరిగిన ఉమ్మడి ఆపరేషన్‌లో ఒక సీనియర్ మావోయిస్టు నాయకుడు హతమయ్యాడు. ఎల్ డబ్ల్యూఈ ప్రభావిత రంభా అటవీ ప్రాంతంలో సాయుధ మావోయిస్టు కేడర్ల ఉనికికి సంబంధించిన విశ్వసనీయ సమాచారం ఆధారంగా ఈ ఆపరేషన్ ప్రారంభించగా.. ఇది చారిత్రాత్మకంగా మావోయిస్టుల కదలిక, పునర్వ్యవస్థీకరణ మరియు లాజిస్టిక్‌లకు ప్రధాన మార్గంగా ఉందని ఒడిస్సా రాష్ట్ర బస్తర్ రేంజ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అభిప్రాయపడ్డారు. డిసెంబర్ 25 వ తేదీ తెల్లవారుజామున, అటవీ ప్రాంతంలోని వివిధ ప్రదేశాలలో భద్రతా దళాలు మరియు మావోయిస్టు కేడర్ల మధ్య అనేక ఎన్‌కౌంటర్‌లు జరిగాయి. ఎన్‌కౌంటర్ ముగిసిన అనంతరం సంఘటన ప్రదేశంలో ఒక క్రమబద్ధమైన శోధన మరియు ప్రాంత ఆధిపత్య ఆపరేషన్ ప్రారంభించారు.

ఆ తర్వాత జరిగిన శోధనలో, ఇద్దరు మహిళా కేడర్‌లతో సహా నలుగురు మావోయిస్టుల మృతదేహాలను, ఆయుధాలు మరియు మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఎన్‌కౌంటర్‌లో మరణించిన మావోయిస్టులలో ఒకరిని నిషేధిత సిపిఐ




16 లో..

### పరశురామ అవతారంలో ఆశీర్వదించిన


# భద్రాద్రి రామయ్య

**స్వామివారి సేవలో తరించిన లాడ్జి ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భద్రాచలం**

**నేడు నిజరూపంలో స్వామి వారి దర్శనం**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీస్వామి వారు శ్రీమహావిష్ణువు దశావతారాలల్లోని ఆరవ అవతారమైన పరుశురామ అవతారంలో గురువారం భక్తులకు దర్శనమిచ్చి




16 లో..

# యువతకు జాబ్ గ్యారెంటీతో ఉచిత స్కిల్ ట్రైనింగ్

## కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం, డిసెంబర్ 25 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఎల్‌ఎస్సి (లాజిస్టిక్స్ స్కిల్ కౌన్సిల్), రెడింగ్టన్ ఫౌండేషన్ (సిఓఎల్టీఈ) సహకారంతో జాబ్ గ్యారెంటీతో కూడిన ఉచిత స్కిల్ ట్రైనింగ్ కార్యక్రమం అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.

# రత్నకుమారి మరణంతో గంధంపల్లిలో విషాదఛాయలు

-రత్నకుమారి భౌతికకాయాన్ని మెడికల్ కాలేజీకి అందజేత

-వెనిగళ్ల ఇటి పేరు.. సేవలకు మారుపేరు

బయ్యారం, డిసెంబర్25, ప్రభాతవార్త:



హైదరాబాద్ గాంధీ మెడికల్ కాలేజీలో విద్యనభ్యసించి అదే కళాశాలలో బయో కెమెస్ట్రి ప్రొఫెసర్ సుదీర్ఘకాలం సేవలందించిన గుత్తా రత్నకుమారి(78) అనారోగ్యంతో ఇటీవల మృతిచెందారు. గుత్తా రత్నకుమారి ప్రస్తుత మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం గంధంపల్లి గ్రామానికి చెందినవారు. ప్రస్తుతం వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న వెనిగళ్ల కుటుంబాలు అంటే సేవా కార్యక్రమాలు మన కంటిముందు దర్శనమిస్తాయి. ప్రస్తుతం మరణంలో కూడా తన సేవలను ఆపని గుత్తా రత్నకుమారి స్వగ్రామం గంధంపల్లి వెనిగళ్లవారి ఆడపడుచు. 1947లో గంధంపల్లిలో జన్మించిన ఆమె ఇక్కడే చదువుకొని ఈ పాఠశాలలో చదివిన మొట్టమొదటి మహిళా డాక్టర్ అయ్యారు. ఈమె తమ్ముడు డాక్టర్ వెనిగళ్ల జగన్మోహన్‌రావు ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రముఖ డాక్టర్‌గా పేదలకు తన సేవలను అందిస్తున్నారు. గంధంపల్లి గ్రామానికి చెందిన వీరి బంధువులు వెనిగళ్ల రవికుమార్ అమెరికాలో ఉంటూనే చేతన ఫౌండేషన్‌ను స్థాపించి రెండు తెలుగురాష్ట్రాల్లో విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. చైతన ఫౌండేషన్‌లో రవికుమార్ సోదరులు అనిల్‌కుమార్, వెంకటేశ్వర్‌రావులు ఇక్కడ ఉండి తెలుగు రాష్ట్రాల్లో తమవంతు ఫౌండేషన్ ద్వారా సేవలు అందిస్తున్నారు. కోవిడ్ సమయంలో వేలమంది పేద విద్యార్థులకు ఆన్‌లైన్ చదువుల కోసం లాప్‌టాప్‌లను ఉచితంగా పంపిణీ చేశారు. గంధంపల్లికి చెందిన వెనిగళ్ల ఆనంద్‌ప్రసాద్ స్వగ్రామంలో ప్రజా కళ్యాణ మంటపాన్ని నిర్మించారు. ఇలా వెనిగళ్ల కుటుంబీకులు అందరు మంచి ఉన్నతమైన స్థాయిలో ఉండడం, ఉన్నతమైన వ్యక్తిత్వంతో సేవా కార్యక్రమాలు చేస్తూ పుట్టిపెరిగిన ఊరుకు, కన్న తల్లిదండ్రుల వంశవృక్షానికి పేరు ప్రఖ్యాతలు తెస్తూ పలువురికి రోల్‌మోడల్‌గా నిలుస్తున్నారనడంలో అతిశయోక్తి లేదు. రత్నకుమారి భౌతికకాయాన్ని గాంధీ మెడికల్ కాలేజీకే దానం చేసి మహోన్నతమైన నిర్ణయం తీసుకున్నారు. అనేకమంది వైద్యులకు మార్గదర్శకులుగా నిలిచిన ఆమె జీవితం మొత్తం వైద్య విద్యసేవకే అంకితం చేశారు. విద్యార్థినిగా మొదలైన ఆమె ప్రయాణం ప్రొఫెసర్‌గా పరిపూర్ణత సాధించి చివరకు తన భౌతిక కాయాన్ని కూడా అదే కళాశాల సేవకే అంకితం చేయడం అపూర్వం. గాంధీ మెడికల్ కాలేజీలో బయోకెమెస్ట్రీ ప్రొఫెసర్‌గా పనిచేసిన



రత్నకుమారి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ డిసెంబర్ 15న హైద్రాబాద్‌లోని జయనగర్‌లోని వారి స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. ఆమె తండ్రి రాఘవయ్య నుండి ప్రగతిశీల భావాలను అందిపుచ్చుకున్న రత్నకుమారి తన భౌతికకాయాన్ని సాంప్రదాయ పద్ధతులను పక్కనబెట్టి గాంధీ మెడికల్ కాలేజీకి ఇవ్వాలనే నిర్ణయానికి వచ్చారు. ఆమె నిర్ణయంలో భాగంగా గాంధీ మెడికల్ కాలేజి బాధ్యులకు రత్నకుమారి భౌతిక కాయాన్ని అందించి నట్లు ధృవపత్రాన్ని ఆమె భర్త రాధాకృష్ణమూర్తికి అందజేశారు. ఈ మేరకు కళాశాల సీనియర్ ప్రొఫెసర్లు ఆమె భౌతికకాయంపై పూలదండలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె చేసిన సేవలను కొనియాడారు. చనిపోయిన వారి భౌతిక కాయాలను సాంప్రదాయాల పేరుతో కాల్చివేయటాలు కాకుండా మెడికల్ కాలేజి విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా డోనేట్ చేసే ఆలోచనలను ప్రోత్సహించేలా రాధాకృష్ణమూర్తి తీసుకున్న నిర్ణయం ఉందని సన్నిహిత మిత్రులు, పెద్దలు కొనియాడారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న జగ్గుతండా సర్పంచ్, ఉపసర్పంచ్

బయ్యారం, డిసెంబర్25, ప్రభాతవార్త:



జగ్గుతండా పంచాయతీ పరిధిలో వివిధ క్రైస్తవ సంఘాల బోధకులు వెంకటరెడ్డి, జాన్‌పాల్, ఖండవెల్లి ఏలియా దైవ సంబోదకులుగా ఉన్న ప్రార్ధన మందిరాల్లో గురువారం క్రీస్తు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జగ్గుతండా సర్పంచ్ బొల్లి జయంతివెంకటకృష్ణ, ఉపసర్పంచ్ గుంజ వీరస్వామి పాల్గొని గ్రామపంచాయతీ ప్రజలందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం పాస్టర్ల దీవెనలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జగ్గుతండా పంచాయతీ 1వ వార్డు సభ్యులు సావిత్రి, రెండోవార్డు సభ్యుడు యాకేష్, నాల్గవ వార్డు సభ్యులు పావని, ఏడోవార్డు సభ్యుడు దుర్గారావు, తమ్మిశెట్టి రామదాసు, తునికిపాటి నాగేంద్రచారి, ఎలగోటి సునిల్‌యాదవ్, వాసం అనిల్, వట్టం శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు జయంతి వేడుకల్లో దుప్పట్ల పంపిణీ

బయ్యారం, డిసెంబర్25, ప్రభాతవార్త:



బయ్యారం మండల మేజర్ గ్రామపంచాయతీలో అగస్టిన్ చర్చ్ పాస్టర్ ఆధ్వర్యంలో రైతువేదికలో జరిగిన జీసస్ హోమ్ పర్షియన్ మినిస్ట్రీస్ సంఘంలో క్రీస్తు జననమదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపతి, 5వ వార్డు సభ్యులు కత్తి రమేష్‌రాజా పాల్గొని ప్రజలందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. శీతాకాలం దృష్టిలో ఉంచుకొని నిరుపేదలకు కత్తి రమేష్‌రాజా తండ్రి కత్తి సత్యం జ్ఞాపకార్థం కాలనీలోని నిరుపేదలకు, వృద్దులకు క్రిస్మస్ పండుగ సందర్భంగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తుడుం వీరభద్రం, రమేష్, రవి, రఘు, నాగరాజు, ప్రజా ప్రతినిధులు, అంబేద్కర్ నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# గార్లలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

గార్ల, డిసెంబర్25, ప్రభాతవార్త:



లోక రక్షకుడు ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని మండలంలోని ఏసుక్రీస్తు భక్తులు గురువారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని గార్ల, జీవంచపల్లి, పోచారం, పినిరెడ్డిగూడెం, రాంపురం, నగరం, యాదనాయక పురం, ముల్కనూరు, సీతంపేట వివిధ గ్రామాల్లో ఆర్‌సిఎం, సిఎస్ఐ, పెంతుకోస్తు చర్చిలలో క్రైస్తవ భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్ధనలు చేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల కేంద్రంలోని ఇందిరానగర్, అంబేద్కర్ నగర్ చర్చిలలో, ఏసు కృపా ప్రార్ధన మందిరం, వివిధ ప్రార్ధనా మందిరాల్లో క్రైస్తవులు లోక రక్షకుడు ఏసుక్రీస్తును భక్తిశ్రద్ధలతో ప్రార్ధనలతో వేడుకున్నారు. ఆయా చర్చిల్లో పాస్టర్‌లు మాట్లాడుతూ సాటి మనుషులతో ప్రేమ, దయ, కరుణ, త్యాగం, ఏసు జీవితం అందరికి బోధపడేలా చేసిందని అన్నారు. లక్ష రక్షకుడు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడువాలని ప్రేమతో దేనినైనా జయించవచ్చని ఏసు జీవితం ప్రపంచానికి మార్గనిర్దేశం చేసిందన్నారు. అనంతరం హిందూ, ముస్లిం సోదరులతో మేరీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకొని కులాలు వేరైనా మనమంతా ఒక్కటేనని చాటారు. వడ్లమూడి దుర్గాప్రసాద్, ఝాన్సీ లక్ష్మి, వెంకటరెడ్డి, బానోత్ పార్వతిహత్తిరాం, ఆయా పార్టీల నాయకులు, క్రైస్తవులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో ఉద్యమించాలి

మహబూబాబాద్ టౌన్, డిసెంబర్25, ప్రభాతవార్త:

అంబేద్కర్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు తమ హక్కుల సాధనకై ఉద్యమించాలని కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి మందుల మహేందర్ అన్నారు. గురువారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అసమానతలకు కారణం మనుస్మృతి, మనువాదం అశాస్త్రీయమైందన్నారు. దేశంలో మెజార్టీ ప్రజలకు సహజసిద్ధమైన ప్రకృతి వనరులను దూరం చేయడానికి దుర్మార్గమైన కర్మ సిద్ధాంతాన్ని నమ్మించడానికి ప్రపంచంలో మరెక్కడ లేని విధంగా మనదేశంలో బ్రాహ్మణీయ మనువాద శక్తులు అమలు చేస్తున్నాయని అన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ దేశానికే ప్రమాదం అన్నారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రజాస్వామ్య చట్టాలు అమల్లోకి వచ్చాయన్నారు. భారత రాజ్యాంగం అమలుకోసం ప్రజలంతా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



# శతాధిక వృద్ధురాలు కన్నుమూత

గార్ల, డిసెంబర్25, ప్రభాతవార్త:



మండలపరిధిలోని రాంపురం గ్రామంలో సిపిఐ సీనియర్ నాయకులు దార్ల నాగేష్ మాతృమూర్తి శతాధిక వృద్ధురాలు దార్ల ముత్తమ్మ (100)అనారోగ్యంతో మృతిచెందింది. సిపిఐ జిల్లా కార్యదర్శి విజయసారథి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టబోయిన శ్రీనివాస్ మండల నాయకులతో కలిసి సందర్శించి మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్‌ఎంపిపి శ్రీనివాస్, రమేష్, నాగరాజు, సురేష్, వెంకటేష్, లచ్చు, కుటుంబ సభ్యులు ఉన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

రేగొండ డిసెంబర్ 25 ప్రభాతవార్త :



తెలంగాణ ఉద్యమకారుడు పత్తి బుచ్చిరెడ్డి తల్లి పత్తి మల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుటుంబాన్ని గురువారం భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించారు. మల్లమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేందర్, రేగొండ టౌన్ ప్రెసిడెంట్ కోలేపాక బిక్షపతి, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, నాయకులు ఏడెల్లి శాంతి రెడ్డి, గోగుల చంద్రాకర్ రెడ్డి, గుర్రాల సుమన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## సర్పంచ్‌కు సన్మానం

**తల్లాడ, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామంలో క్రిస్మస్ పండుగను



పురస్కరించుకుని చర్చిలో సర్పంచ్ కోదూరి ఉమాదేవిని సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ క్రిస్టియన్ సోదరులకు క్రిస్టమస్ స్వీట్ బాక్సులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోదూరి వీరకృష్ణ, తోటపల్లి నాగలక్ష్మి, కోదూరి దుర్గారావు, బొగ్గుల కృష్ణకుమారి, ఇలాసాగరపు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థుల విజయంలో టీడీపి ఓట్లే కీలకం

**సన్మాన సభలో తల్లాడ సర్పంచ్ నాగేశ్వరరావు స్పష్టం**

**తల్లాడ, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

పంచాయితీ ఎన్నికల్లో తల్లాడ మండలంలో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయంలో టిడిపి పాత్రే కీలకమని తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు అన్నారు. గురువారం టిడిపి నాయకులు కొమ్మినేని రామయ్య కుటుంబ సభ్యులు తల్లాడ పాలకవర్గానికి అన్నారుగూడెం, అంజనాపురం,



మద్దునూరు గ్రామాల్లో టిడిపి నుండి విజయం సాధించిన సర్పంచ్‌లు, వార్డు మెంబర్లకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తల్లాడ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో టిడిపి ఉన్న చోట బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు ఇవ్వడం ద్వారానే మండలంలో బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించారని, భవిష్యత్తులో కూడా టీడీపి, బీఆర్ఎస్ పార్టీలు అన్నదమ్ముల బంధంలా కృషి చేసి ఎలాంటి ద్వేషాలకు వెళ్ళకుండా రాబోయే ఎన్నికల్లో కూడా మంచి అభ్యర్థులకు సంపూర్ణ మద్దతు ఇవ్వడం ద్వారా అభివృద్ధిలో కీలకంగా మారాలని కోరారు. తల్లాడ మేజర్ పంచాయితీ విషయంలో టిడిపి పూర్తి సహకారం వల్లే గెలవడం జరిగిందని, ఓటర్ల ఆలోచన మేరకు గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని వార్డు సభ్యులు కూడా పూర్తి సహకారం అందించాలని, తనను సన్మానించిన కొమ్మినేని రామయ్య కుటుంబానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజనాపురం సర్పంచ్ కేతినేని చలపతిరావు, తల్లాడ, అన్నారుగూడెం ఉప సర్పంచ్‌లు, కర్నాటి లక్ష్మారెడ్డి, కొమ్మినేని వెంకటేశ్వర్లు, దూపాటి భద్రరాజు, కూచిపూడి వెంకటేశ్వర్లు, సరికొండ శ్రీనివాసరాజు, ముక్కా కృష్ణార్జున్, రావూరి రవిప్రసాద్, కొమ్మినేని రాము, నారపోగు ప్రసాద్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు నిత్యావసర వస్తువులు పంపిణి

**తల్లాడ, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

లయన్స్ క్లబ్ మాజీ చైర్మన్ పులబాల వెంకటేశ్వరరావు మాతృమూర్తి జ్ఞాపకార్థం 18 మంది నిరుపేదలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తల్లి స్మారకార్థం పేదలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో దారా శ్రీనివాసరావు, కర్నాటి లక్ష్మారెడ్డి, బెల్లంకొండ ఆంజనేయులు, నంబూరి కనకదుర్గా ప్రసాద్, దారా విష్ణుమోహన్‌రావు, అనుమోలు సర్వేశ్వరరావు, దగ్గుల ప్రభాకరరెడినడ, దొబ్బల శ్రీనివాసరావు, గుంటుపల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



## గ్రామాభివృద్ధికి పాటుపడండి

**తల్లాడ, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

గ్రామంపై ఉన్న మమకారమో, ప్రజాప్రతినిధులపై ఉన్న అభిమానమో తెలియదు కాని, ఆంధ్రాలో వ్యాపారాలు చేసే తిగుళ్ళ కేశవులు, షేక్ జానీలు



ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించిన అన్నారుగూడెం సర్పంచ్ గొడ్ల ప్రభాకరరావు, ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిపి దొడ్డా శ్రీనును సన్మానించి కేక్ కట్ చేసి తినిపించారు. అన్నారుగూడెంకు చెందిన తిగుళ్ళ కేశవులు, షేక్ జానీ కుటుంబ సభ్యులు ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా, తిరువూరులో వ్యాపారాలు చేస్తూ స్థిరపడ్డారు. అయితే వారు ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులను సన్మానం చేసి, వారిపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. గ్రామాభివృద్ధి కోసం పాటుపడాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దొడ్డా చిన్న శ్రీనివాసరావు, మారెళ్ళ దేవేందర్, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, లక్ష్మణ్, కేశవులు పాల్గొన్నారు.

## చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు

**తల్లాడ, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

తల్లాడ మండలంలో క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని క్రిస్టియన్ సోదరులు పండుగను ఘనంగా జరుపుకున్నారు. మండల వ్యాప్తంగా ఆయా పార్టీల నాయకులు చర్చిలకు వెళ్ళి ప్రార్థనల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

**ఎంపిడీవో జి.రవీందర్, ఏపీవో శ్రీరాణి**

**కామేపల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిర్వహించిన పనులపై 16వ,విడత సామాజిక తనిఖీ కార్యక్రమం నిర్వహించ నున్నట్లు ఎంపిడీవో జి.రవీందర్,ఏపీవో అద్దంకి శ్రీరాణి గురువారం తెలిపారు. తనిఖీ నిర్వహణకు సంబంధించి సోషల్ ఆడిట్ బృందం మండలానికి రావడం జరిగిందని తెలిపారు. 01.04.2024 నుం డి 31.03.2025 వరకు నిర్వహించిన పనులపై ఆడిట్ నిర్వహించడం జరుగు తుందని వారు తెలిపారు.

## నేటి నుండి కామేపల్లిలో రాష్ట్రస్థాయి మోడరన్ కబడ్డీ పోటీలు

**క్రీడాకారులు విరివిగా పాల్గొని విజయవంతం చేయాలి**

**పోటీలకు అన్ని ఏర్పాట్లు పూర్తి జిల్లా అధ్యక్షులు**

**అరెం రవి, ప్రధాన కార్యదర్శి ఈసం రంగారావు**

**కామేపల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త:**

కామేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం నుండి మూడు రోజులు పాటు తెలంగాణ రాష్ట్ర స్థాయి మోడరన్ కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్న ట్లు మోడరన్ కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అరెం రవి,జిల్లా ప్రధాన కార్య దర్శి ఈసం రంగారావు గురువారం తెలి పారు.సీనియర్ పురుషుల మోడరన్ కబ డ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.35 జిల్లాల నుండి పురుషుల జట్లు పాల్గొం టాయని తెలిపారు.క్రీడాకారులు,క్రీడా అభి మానులు అధిక సంఖ్యలో పాల్గొని పోటీలను విజయవంతం చేయాలని వారు కో రారు.రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు విజ యవంతం కోరుతూ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.పోటీల నిర్వహణకు సం బంధించిన అన్ని ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేసినట్లు వారు వెల్లడించారు.






## గుండెపోటుకు గురై పూజారి మృతి

**మధిర డిసెంబర్ 25 ప్రభాతవార్త**

పట్టణంలోని శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయంలో అర్చకులుగా పనిచేసిన మండల పరిధిలోని ఆత్కూరు గ్రామానికి చెందిన భైరవభట్ల మధుసూదన్ శాస్త్రి (55) గుండెపోటుకు గురై గురువారం మృతి చెందారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి

**టేకులపల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం కోయగూడెం మల్టీ పర్పస్ వర్కర్ మలీదు గురువయ్య గుండె నొప్పితో బాధపడటంతో హాస్పటల్ కు తరలించే మార్గంలో మరణించారు. ఈ ఘటన వారి కుటుంబం శోకసంద్రంలో మునిగింది. కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

## రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత కేసు నమోదు

**అశ్వాపురం, ప్రభాతవార్త డిసెంబర్ 25**

మండలంలోని చింతిర్యాల రేవు ,గోదావరి నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను ఈరోజు చింతిరాల ఎక్స్ రోడ్ వద్ద సాయంత్రం పట్టుకొని ట్రాక్టర్ల పై కేసు నమోదు చేసి వాటిని సీజ్ చేసినట్లు గా అశ్వాపురం సి ఐ అశోక్ రెడ్డి తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**13 సంవత్సరాలు బాలుడికి గాయాలు**

**అన్నపురెడ్డిపల్లి,డిసెంబర్ 25,ప్రభాతవార్త:**

అన్నపురెడ్డిపల్లి మండలంలోని పెంట్లం,కంపగూడెం గ్రామాల మధ్య రోడ్డుపై కారు,టీవీఎస్ ఎక్సెల్(ద్విచక్ర వాహనం)ఢీకొన్న సంఘటన గురువారం సాయంత్రం నెలకొంది.రాజాపురం గ్రామం నుండి సత్తుపల్లి వైపు కారు వెళ్తుండగా,భాస్కరపురం గ్రామం నుండి పెంట్లం గ్రామానికి వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొన్నయని.స్థానికులు తెలియజేశారు.రోడ్డు



ప్రమాదంలో టీవీఎస్ ఎక్సెల్ పై ప్రయాణిస్తున్న దామరచర్ల గ్రామానికి చెందిన తండు వెంకటేశ్వర్లు(53)ను కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్‌లో తరలించగా తండు వెంకటేశ్వర్లు మృతి చెందాడని వైద్యులు ధ్రువీకరించారని.భాస్కరపురం గ్రామానికి చెందిన దుగ్గిరాల వెంకటచరణ్ తేజా(13)కు చేతి మణికట్టు దగ్గర విరిగిందని.కుటుంబ సభ్యులు తెలిపారు. పెంట్లం గ్రామంలో ఉంటున్న పెద్దకుమార్తె రాచకొండ సుజాత భర్త రాచకొండ రామచంద్రం(లేట్)వద్దనే తండు వెంకటేశ్వర్లు,ఎల్లమ్మ దంపతులు కొద్ది నెలల నుండి నివసిస్తున్నారని.గ్రామస్తులు తెలిపారు.రోడ్డు ప్రమాద సంఘటనలో మృతి చెందిన మృతుడి కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



# పరశురామ అవతారంలో పర్ణశాల రామయ్య దర్శనం

దుమ్ముగూడెం ప్రభాతవార్త :
మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీ సీతారామచంద్రస్వామి వారు గురువారం పరశురామ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు శ్రీ వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాల్లో భాగంగా ఆరవ రోజు పరశురామ అవతారంలో దర్శనమిస్తున్న రామయ్యను పలువురు భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు మధ్యాహ్నం పర్ణశాల దేవాలయంలో హరికథ కాలక్షేపం సాయంత్రం స్వామివార్కి తిరువీధి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు అలాగే పర్ణశాల దేవాలయంలో ధనుర్మాస వ్రత మహోత్సవ కార్యక్రమాలను కూడా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు ఆలయ వేద





పండితులు భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## దుమ్ముగూడెంలో క్రిస్మస్ ప్రార్థనలు

**దుమ్ముగూడెం. ప్రభాతవార్త:** క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని



దుమ్ముగూడెం మండలంలోని చర్చిల్లో క్రిస్టియన్ సోదరులు ప్రార్థనలు నిర్వహించారు అనేకమంది రాజకీయ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు క్రిస్టియన్లకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు చర్చల వద్దకు వెళ్లి స్వీట్లు



మిఠాయిలు పంచి పెట్టారు అందరూ సోదర భావంతో మెలగాలని మతసామరస్యాన్ని చాటి చెప్పారు మాజీ జెడ్పిటిసి అన్యం సత్యనారాయణమూర్తి సిపిఎం పార్టీ నాయకులు యలమంచి రవికుమార్ యలమంచి వంశీకృష్ణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కనితి రాముడు ఎండి జానీ పాషా అలాగే వివిధ పార్టీల నాయకులు చర్చిల వద్దకు వెళ్లి క్రిస్టియన్లకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు చర్చిలో ప్రార్థనలు చేసిన క్రిస్టియన్ సోదరులు క్రిస్మస్ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు.

## క్రీడలు అనేవి స్నేహపూర్వకంగా ఆడాలి

**- అవుట్డోర్ బ్యాట్మెంటన్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు అభినందనలు**

**- ఐ టి డి ఏ పి ఓ బి. రాహుల్**

భద్రాచలం ప్రభాతవార్త :



క్రీడలు అనేవి స్నేహపూర్వకంగా ఆడాలని కానీ క్రీడలలో ఓడినంతమాత్రాన శత్రుత్వం పెంచుకోవద్దని స్నేహభావంతో కలిసి ఉండాలని గిరిజన మ్యూజియం ఆధ్వర్యంలో నిర్వహించిన అవుట్డోర్ బ్యాట్మెంటన్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం నాడు రాత్రి ప్రారంభమైన క్రీడలు గురువారం నాడు ఉదయం రెండు గంటల వరకు జరిగాయని, క్రీడలలో పాల్గొన్న బ్యాట్మెంటన్ క్రీడాకారులు చాలా ఓపికతో విజయం పైనే దృష్టి సారించి పట్టుదలతో ఆడి గెలుపొందారని అన్నారు. ఐటీడీఏ ట్రైబల్ మ్యూజియం ఆధ్వర్యంలో అవుట్డోర్ సెటిల్ బ్యాట్మెంటన్ క్రీడలు ముగింపు సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులకు




ప్రకటించిన ప్రకారము నగదు బహుమతితో పాటు మెమెంటో ప్రశంసా పత్రం అందించడం జరిగిందని, సెటిల్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్ మొదటి విజేతలు కుంజా సురేష్ కుమార్ ఫోడే శ్రీను 8000 రూపాయలు, రెండవ విజేతలు తాటి పవన్ సాయి 6000 రూపాయలు, మూడవ విజేతల కిరణ్ లక్ష్మణ్ 4000 రూపాయలు, చతుర్థ విజేతలు హరీష్ అండ్ పార్ట్నర్ 2000 రూపాయలు అందించడం జరిగిందని అన్నారు. ట్రైబల్ మ్యూజియంలో క్రీడలతో పాటు త్వరలో వివిధ పాఠశాల విద్యార్థుల చేత కల్చరల్ వీకెండ్ ప్రోగ్రామ్స్ నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. అవుట్డోర్ బ్యాట్మెంటన్ క్రీడలు విజయవంతం అవ్వడానికి సహాయ సహకారాలు అందించిన స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాల్ రావు, నాగేశ్వరావు,రాంబాబు, ముత్తయ్య, బట్టా హరికృష్ణ అలాగే నిర్వాహకుల వెంట ఉండి ఎంతో అమూల్యమైన సమయాన్ని కేటాయించిన గొంది వెంకటేశ్వర్లు, డాక్టర్ విజయరావు, డాక్టర్ కృష్ణ ప్రసాద్, డాక్టర్ మల్లేశం, రాజా రమేష్ బ్రదర్స్ బాలకిరణ్ ,( బి కే ) వరుణ్ నాగరాజ్ ,సంతోష్, ఆనంద్ బాబు,ఐటీడీఏ ట్రైబల్ మ్యూజియం భద్రాచలం సెటిల్ బ్యాట్మెంటన్ ఆర్గనైజింగ్ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. బెస్ట్ ప్లేయర్ అవార్డు అందజేసిన బికే స్పోర్ట్స్ భద్రాచలం వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## వైఎస్ఆర్ నగర్‌లో క్రిస్మస్ వేడుకలు

భద్రాచలం,టౌన్ ప్రభాతవార్త:
క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని భద్రాచలం పట్టణంలోని వైయస్సార్ నగర్ లో నివసిస్తున్న క్రైస్తవ సోదర కుటుంబాలకు వైయస్సార్ నగర్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గురువారం క్రిస్మస్ గ్రీటింగ్ కార్డ్స్,స్వీట్స్ పంపిణీ చేశారు. ఇంటింటికి తిరిగి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ నగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు దల్లి చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తోటమల్ల బాలయోగి, కోశాధికారి నామాల సత్యనారాయణ, కార్యదర్శులు శీలం శ్రీనివాసరెడ్డి, కాల్వ అప్పారావు, కటారి కృష్ణారావు, గౌరవ సలహాదారులు జి.రవి తదితరులు పాల్గొన్నారు.






## పాంచజన్య సూపర్ మార్కెట్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే


భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని చర్ల రోడ్డులో గల పాంచజన్య సూపర్ మార్కెట్ కు సంబంధించిన క్యాలెండర్ ను భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు ఆవిష్కరించారు. పాంచ జన్య సూపర్ మార్కెట్ అధినేత ఉసా శ్రీనివాస్ గురువారం 14వ వార్డు మెంబర్ ఇలమల అశోక్ కుమార్ నేతృత్వంలో ఎమ్మెల్యే నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి క్యాలెండర్ ను అందజేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ... వచ్చే 2026 నూతన సంవత్సరంలో పాంచజన్య సూపర్ మార్కెట్ దినదినాభివృద్ధి జరగాలని, కష్టమర్ల మన్ననలు పొందాలని ఆకాంక్షి ంచారు.

## సాయి మందిరానికి విచ్చేసిన భద్రాచలం గ్రామపంచాయతీ సర్పంచ్

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త:



జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయి బాబా వారి మందిరానికి గురువారం నాడు భద్రాచలం గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ పూణెం కృష్ణ దంపతులు విచ్చేశారు. ఆలయ చైర్మన్ కొమ్మనాపల్లి ఆదినారాయణ ప్రధాన కార్యదర్శి అబ్బినేని శ్రీనివాసరావు కోశాధికారి గొర్ల వెంకటేశ్వరరావు వారికి స్వాగతం పలికి ఆలయం మర్యాదలతో లోనికి తీసుకువెళ్లారు. అనంతరం గోత్రనామాలతో అర్చకులు శ్రీరామ్ శర్మ వారి పేరున అష్టోత్తర నా మార్చన జరిపి తీర్థప్రసాదాలు అందించారు. వారిని శాలువాతో సత్కరించి బాబా వారి చిత్రపటం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రోశిరెడ్డి హఠాన్మరణం



**సారపాక ప్రభాతవార్త:** పట్టణ ప్రాముఖుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఎడమకంటి రోశిరెడ్డి గురువారం రాత్రి హఠాన్మరణం చెందారు. ఇటీవలనే అనారోగ్యానికి గురై నివాసం వద్దనే పలు వైద్య చికిత్సలు పొందుతున్న ఆయనకు ఉన్నటుండి గుండెపోటు రావడంతో తుది శ్వస విడిచారు. ఈయన మరణం వార్త విన్న భద్రాద్రి జిల్లా వాసులు తీవ్ర దిగ్రాభంతిని వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యన్ని కల్పించాలని ఆకాక్షించారు. ఆయన అంతక్రియలు నేడు సారపాకలోని ఆయన నివాసంలో జరగనున్నాయి.

# ఇంతియాజ్ వేషాలు ఇంతింత కాదయా

**గతంలో సొంత మైనారిటీ ప్రజలతో విభేధాలు..**

**పండగ పూట సొంత పార్టీ కార్యకర్తలపై విమర్శలు..**

**ఎమ్మెల్యే అండదండలతో డివిజన్లో ఇష్టారాజ్యం..**

**రాణా అడ్డాగా స్వపక్షం ప్రతిపక్షం నేతలపై బెదిరింపులు..**

వరంగల్ క్రైం డిసెంబర్ 25 ప్రభాతవార్త

క్రిష్మస్ పండగ పూట వర్ధన్నపేట నియోజకవర్గం 14వ డివిజన్ లో కాంగ్రెస్ ప్రెసిడెంట్ వర్సెస్ కాంగ్రెస్ కార్యకర్తల గొడవ స్థానిక పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కించాయి. బ్యానర్లలో డివిజన్ ప్రెసిడెంట్ ఇంతియాజ్ ఫోటో పెట్టలేదంటూ ఏనుమముల పోలీసులతో బెదిరింపులకు పాల్పడిన ఘటన చోటు చేసుకుంది. అధ్యక్షుని నోటి మాటతో జానీ అనే



వ్యక్తినీ పోలీసులు తీసుకెళ్లారని పోలీస్ స్టేషన్ ముందు కాంగ్రెస్ కార్యకర్తలు నిరసన చేపట్టారు. ఈ తతంగం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కోట్టడంతో పార్టీ పరువును రోడ్డున పడేసింది. డివిజన్ స్థాయిలో పార్టీలో తనకంటూ గుర్తింపు తెచ్చుకుంటున్న జానీ అనే వ్యక్తి తనకు ఎక్కడా పోటీ వస్తాడోనని పోలీసులతో ఇబ్బందులు చేసే ప్రయత్నం చేస్తున్నారని సోషల్ మీడియా వేదికగా ఆరోపణలు జరిగాయి. డివిజన్ ప్రెసిడెంట్ అత్యుత్సాహంతో యేండ్లుగా కష్టపడి పనిచేసిన కార్యకర్తల మీద పోలీసుల సహాయంతో అక్రమ కేసులు పెట్టిస్తున్న తీరును ఖండించారు. నిజా నిజాలు తెలుసుకోకుండా పార్టీ నాయకున్ని రాణాకు



పిలిపించి బెదిరింపులకు ప్రయత్నం చేసిన ఏనుమాముల పోలీసుల తీరుపై అనేక విమర్శలు చేశారు. షాడో ఇన్స్పెక్టర్ గా చెలామణి అవుతున్న డివిజన్ అధ్యక్షుడిపై గతంలో మీడియాలో కథనాలు వచ్చినా అధిష్టానం చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత, బిఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చిన ఇంతియాజ్ కు ఎమ్మెల్యే అధిక ప్రాధాన్యత ఇవ్వడం సరైన పద్ధతి కాదని వాదిస్తున్నారు. ఎమ్మెల్యే జిల్లా అధిష్టానం స్పందించి కాంగ్రెస్ పార్టీలో మొదటి నుంచి ఉంటున్న వాళ్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇష్యూ పబ్లిక్ కావడంతో సంబంధం లేని కారణాలు పోలీసులు చెప్పడం హాస్యాస్పదంగా మారింది. పండగ పూట ఎప్పటిదో కారణం చెప్పి ఇప్పుడు కాంగ్రెస్ కార్యకర్తలను పోలీస్ స్టేషన్ కు పిలిపించడమే పలువురికి అర్థమయ్యి అర్థంకాని పరిస్థితులు నెలకొన్నాయి.

# మొగిలిచర్లలో క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

గీసుగొండ ప్రభాతవార్త.

గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ "మొగిలిచర్ల "గ్రామంలో "కాక వెంకటస్వామి మోమెరియల్" ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని, కాసేపు బ్యాటింగ్ చేసి నిర్వాహకులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...క్రీడలు శారీరక, మానసిక, ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణ, జట్టు భావనను పెంపొందిస్తాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా ప్రభుత్వం



ప్రోత్సహిస్తుందని తెలిపారు. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. క్రికెట్ కోచ్ లు, పీడీలు, క్రీడాకారులు, విద్యార్థులు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గీసుగొండ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**చర్చి అభివృద్ధికి లక్ష రూపాయల విరాళం అందించిన సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్**

గీసుగొండ ప్రభాతవార్త

గీసుగొండ గ్రామంలోని తెలుగు బాప్టిస్ట్ చర్చ్ సంఘం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి గీసుకొండ గ్రామ సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఏసుప్రభు లోకానికి అందించిన ప్రేమ, కరుణ, అనురాగం, సేవా భావం ప్రతి ఒక్కరి జీవితంలో ఆచరణలోకి రావాలని పిలుపునిచ్చారు. భయానికి బదులు భక్తి, నిరాశకు బదులు విశ్వాసం మన జీవితాలకు దారి చూపుతాయని తెలిపారు. ఏసుప్రభు బోధించిన త్యాగం, సోదరభావం, సేవా గుణాలు సమాజ ఐక్యతకు మార్గదర్శకమని పేర్కొన్నారు. "..తెలుగు బాప్టిస్ట్ చర్చ్ అభివృద్ధి



పనుల కోసం తనవంతు సహకారంగా లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం విశేషం . ప్రభుత్వం నుండి కానీ లేదా ప్రముఖ పారిశ్రామికవేత్త అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి సహకారంతో కానీ వారి మిత్రబృందం తోడ్పాటుతో పది లక్షల రూపాయలకు తగ్గకుండా చర్చ్ అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఇది సర్పంచ్ గారి సేవా దృక్పథానికి, మతసామరస్య భావనకు నిదర్శనంగా గ్రామ ప్రజలు ప్రశంసలు వ్యక్తం చేశారు. ఈ క్రిస్మస్ వేడుకలు గీసుగొండ గ్రామంలో ఐక్యత, సోదరభావం, శాంతి సందేశాన్ని మరింత బలంగా చాటి చెప్పాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు బాప్టిస్ట్ చర్చ్ పాస్టర్ జాన్ వెస్లీ , గీసుగొండ ఉపసర్పంచ్ కోట ప్రమోద్ ,, సంఘ పెద్దలు దౌడు అనిల్, దౌడు ప్రశాంత్, దౌడు నర్సయ్య, దౌడు సునీల్, దౌడు రాజు, కోలా కుమారస్వామి, దౌడు బాబు, పసుల రాజేందర్, పొగాకు బిక్షపతి, మేకల యాకోబు, ఇనుముల ప్రభాకర్, దౌడు రాజేష్, మేకల అశోక్, దౌడు రాంబాబు, 12వ వార్డు సభ్యులు, 11వ వార్డు సభ్యులు పసుల యుగేందర్, 1వ వార్డు సభ్యులు పాకనాటి మధు, దొనికెల రాము, తుప్పరి రాంబాబు, కోట విజయ్ తదితర ప్రజాప్రతినిధులు, క్రైస్తవ సోదర సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉచిత కృత్రిమ కాలు పంపిణీ శిబిరం

**ఆలయ ఫౌండేషన్ సహకారం తో జరుగు శిబిరం ను సద్వినియోగం చేసుకోగలరు**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు**

వరంగల్ సిటి డిసెంబర్25 ప్రభాతవార్త

ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, భగవాన్ మహావీర్ ట్రస్ట్ వారి



సౌజన్యంతో దివ్యాంగుల కోసం ఉచిత కృత్రిమ కాలు (ఆర్టిఫిషియల్ లింబ్) పంపిణీ శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు ఆద్వర్యం లో జరిగిన సమావేశంలో ఆలయ ఫౌండేషన్ స్థాపకులు పరికిపండ్ల నరహరి, భగవాన్ మహావీరు ట్రస్ట్ వారి సహకారంతో ఈ నెల 27,28, తేదీలలో వరంగల్ నగరంలో లో కొత్తవాడ, ఎం.వి. కాలనీ, పద్మశాలి వెల్ఫేర్ ట్రస్ట్ ప్రాంగణంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రమాదాలు, వ్యాధులు లేదా ఇతర కారణాల వల్ల కాలు కోల్పోయి ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న వారికి ఉపయోగకరంగా ఉంటుదన్నారు. అర్హులైన దివ్యాంగులకు పూర్తిగా ఉచితంగా కృత్రిమ కాలు అమర్చనున్నారు. ఆలయ ఫౌండేషన్ విద్య, వైద్య, ఉపాధి తో పాటు సేవా కార్యక్రమాలు చేస్తుందని సతీష్ బాబు తెలిపారు. ఈ శిబిరానికి వరంగల్ నగరం తో పాటు పరిసర ప్రాంతాల నుంచి అర్హులైన దివ్యాంగులు పాల్గొనవచ్చుని, ముందస్తు నమోదు తప్పనిసరి అని నిర్వాహకులు తెలిపారు. నమోదు మరియు ఇతర వివరాల కోసం 9490133650, 9885981959, 9949446802, 7095915728 నంబర్లను సంప్రదించాలని కోరారు. సమాజంలోని దివ్యాంగులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ జీవితాల్లో కొత్త వెలుగు నింపుకోవాలని ఆలయ ఫౌండేషన్ వారు విజ్ఞప్తి చేశారు. బైరి మురళీకృష్ణ, తాళ్ల సమ్మయ్య, బైరి శ్యాంసుందర్, మెరుగు అశోక్ , కూచన క్రాంతి, చిలువేరు రాజేందర్, దేవేందర్, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అటల్ బిహారీ వాజ్ పేయి ఆదర్శ ప్రాయుడు

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు**

వరంగల్ సిటీ డిసెంబర్ 25 ప్రభాతవార్త



భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి 101వ జన్మదినం వేడుకల 33 వ డివిజన్ చిలువేరు రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు పాల్గొని వాజ్‌పేయి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ వాజ్‌పేయి త్యాగం మరువలేనిదని గ్రామాల అభివృద్ధి అయన హయాంలోనే జరిగిందని అన్నారు. దేశ ప్రధానిగా అయన దూర దృష్టి వల్లే నేడు దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడుతుందన్నారు. దేశానికి సుపరిపాలన కోసం అయన జీవితాన్ని భారతమాత సేవకై అంకితమిచ్చిన మహనీయడని అన్నారు. ఆయన నేర్పిన భావజాలం, దేశం పట్ల, రాజ్యాంగ వ్యవస్థల పట్ల చూపిన నిబద్ధత ప్రతి ఒక్కరికి మార్గదర్శనంగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు వలుపదాసు అనిల్, గోరంటాల హరిబాబు, తాటి పాముల బిక్షపతి, సామల భాను చందర్, సీనియర్ నాయకులు గోనే రాజయ్య, కూచన సాంబమూర్తి, కుచన రాజేష్, చివర్ల స్వామి, తదితర డివిజన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నపురెడ్డిపల్లి మండలంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**- ఏసు విశ్వాసపు మహిమా జీవ ప్రార్థన మందిరంలో ప్రార్థనలు**



**అన్నపురెడ్డిపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** అన్నపురెడ్డిపల్లి మండలంలోని పలు చర్చిల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలను క్రిస్టియన్లు వరస్పరం క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకొని నిర్వహించుకున్నారు. నామవరం గ్రామంలోని ఏసు విశ్వాసపు మహిమా జీవ ప్రార్థన మందిరం చర్చిలో రేవ(రెవరెండ్) మట్టగుంజా విశ్వసరావు. కన్వీనర్ ఇవాంజలిస్ట్ యం జాన్ పీటర్ ఆధ్వర్యంలో క్రిస్మస్ సందర్భంగా గురువారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్టర్లు యేసు ప్రభువు చరిత్రను వివరాణాత్మకంగా వివరించారు. ప్రపంచమంతా యేసు గురించి ఆలోచిస్తుందని పేర్కొన్నారు. బాల్ద రాకడరావు, రాకడ జ్యోతి, జయంతి, వాసంతి, ప్రశాంత్ సహకారంతో సుమారు నాలుగు వందల మందికి అన్నదానం చేశారు.

# బార్ కౌన్సిల్ కౌన్సిల్ ఎన్నికల్లో గెలిపించాలని రాపోలు భాస్కర్ విజ్ఞప్తి



**కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 25 ప్రభాతవార్త:** రాష్ట్రంలో పనిచేస్తున్న 50 వేల మంది న్యాయవాదుల కోసం రక్షణ చట్టం అమలు చేయాలని సీనియర్ అడ్వకేట్, బార్ తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యునిగా పోటీలో ఉన్న రాపోలు భాస్కర్ డిమాండ్ చేశారు. బుధవ్వార ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ జిల్లా కోర్టులో న్యాయవాదులతో సమావేశమయ్యారు. కరోనా సమయంలో న్యాయవాదులకు అత్యవసర సరుకులు మరియు వారికి తగిన ఆర్థిక సహాయం పిల్ వేసి 30 సిఆర్ పంపిణీ అయెల్లా పిల్ వేదన పిల్ నెం 89/20200 ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ... రెండు సంవత్సరాలకు ఒకసారి జరగాల్సిన కౌన్సిల్ ఎన్నికలు గత ఏడున్నర సంవత్సరాలుగా జరగకపోవడం శోచనీయమన్నారు. 2026 జనవరి 31 లోగా ఎన్నికలు నిర్వహించాలని సుప్రీంకోర్టు ఆదేశాలతో గత్యంతరంలేక ఎన్నికలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. 25 మంది కౌన్సిల్ సభ్యులు, అందులోనుండి చైర్మన్ ఎన్నుకున్నట్లయితే న్యాయవాదుల సంక్షేమం, దోహదపడుతుందన్నారు. రాష్ట్రంలో పనిచేస్తున్న న్యాయవాదులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా సమయంలో అడ్వకేట్లకు 25 కోట్ల రూపాయల ఇప్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని జూనియర్ న్యాయవాదులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, వారి సంక్షేమం, ఆర్థిక భద్రత కోసం నెలకు 5 నుండి 10 వేల వరకు స్టైఫెండ్ ఇవ్వాలని, ఇందుకోసం ప్రయత్నం చేస్తా అన్నారు. జూనియర్ న్యాయవాదుల నైపుణ్యాభివృద్ధి కోసం, హైదరాబాద్లో నా సొంత నిధులతో లీగల్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి, నిరంతర శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తానన్నారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి, కొత్త చట్టాలు, చట్ట సవరణలు, ముఖ్యమైన కోర్టు తీర్పులపై, ప్రముఖ న్యాయవాదులు న్యాయమూర్తులతో సెమినార్లు అన్ని జిల్లాల కోర్టు సముదాయాల్లో నిర్వహించుటకు కృషి చేస్తానన్నారు. న్యాయవాదుల సంక్షేమం, ఆరోగ్య భద్రత కోసం ఆరోగ్య బీమా పరిమితిని 2 లక్షల నుండి 5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఇండ్ల లేదా స్థలాలు లేని ఆర్థికంగా వెనుకబడిన న్యాయవాదులకు ఇళ్లు, ఇల్లు స్థలాలు ప్రభుత్వం కేటాయించాలన్నారు. బార్ కౌన్సిల్ పరిపాలన పారదర్శకత కోసం ప్రతి 6 నెలలకు ఒకసారి ఆదాయ వ్యయాలపై శ్వేతపత్రం విడుదల చేయడానికి కృషి చేస్తాను. 2019 నుండి నమోదు అయిన న్యాయవాదులందరికీ హెల్త్ కార్డులు, అడ్వకేట్ వెల్ఫేర్ ఫండ్ రాని న్యాయవాదులు కూడా స్టాండింగ్ నిబంధన లేకుండా తగిన ఫీజుతో లబ్ధి పొందేలా కృషి చేస్తానన్నారు. 41ఏ లేదా బీ ఎన్ఎస్ఎస్ 35 యొక్క దుర్వినియోగం నియంత్రించేందుకు కృషి చేస్తానని భాస్కర్ పేర్కొన్నారు. నోటరీ నోటిఫికేషన్ విడుదల, నోటరీ అపాయింట్ మెంట్ కోసం కృషి చేస్తాని తెలిపారు. 60 సంవత్సరాలు దాటిన సీనియర్ అడ్వకేట్ కు పెన్షన్ లేదా రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలని, న్యాయవాదులందరికీ మరణానంతర లబ్ధిని 20 లక్షలకు పెంపుతోపాటుకాంగ్రెస్ పార్టీ 2019 ఎన్నికల మేనిఫెస్టోలో న్యాయవాదులకు ఇచ్చిన హామీలను త్వరితగతిన అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయ వాదులు పోచతదితరులున్నారు.

# నేడు సిపిఐ శతవసంతోత్సవాలు...

**- ఉత్సావాలను సిద్ధమైన కార్యాలయాలు**



**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త:** భారత గడ్డపై సిపిఐకి వందేళ్లు నిండిన సందర్భంగా జిల్లా వ్యాపితంగా పెద్దఎత్తున ఉత్సావాలు నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తెలిపారు. గురువారం అయన మాట్లాడుతూ... జిల్లా కేంద్రంతోపాటు, మండల, పట్టణ కేంద్రాల్లో పెద్దఎత్తున ఉత్సావాలు నిర్వహిస్తున్నామని, ఉత్సావాల సందర్భంగా ర్యాలీలు, సదస్సులు, జెండావిష్కరణలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో కొత్తగూడెం పట్టణంలో ఓల్డ్ డిపో సెంటర్ నుంచి పోస్టాఫీసు సెంటరు వరకు భారీ ర్యాలీ, రెడ్ షర్ట్ వాలంటీర్లతో కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్సావాల సందర్భంగా పార్టీ కార్యాలయాలను విద్యుత్ దీపాలు, పార్టీ తోరణాలతో సుందరంగా అలంకరించామని తెలిపారు. జాతీయ స్థాయి ముగింపు ఉత్సావాలు ఖమ్మం నగరంలో జనవరి 18న పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని తెలిపారు, ఐదు లక్షల మందితో భారీ బహిరంగసభ, ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. మండల, పట్టణ కేంద్రాలతోపాటు గ్రామాలు, బస్తీల్లో జెండావిష్కరణలు జరపాలని, అమరవీరుల స్తూపాలను అలంకరించి ఉత్సావాలు నిర్వహించి వారి త్యాగాలను స్మరించుకోవాలి పార్టీ శ్రేణులకు సూచించారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**- 13 సంవత్సరాలు బాలుడికి గాయాలు**



**అన్నపురెడ్డిపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** అన్నపురెడ్డిపల్లి మండలంలోని పెంట్లం, కంపగూడెం గ్రామాల మధ్య రోడ్డుపై కారు, టీవీఎస్ ఎక్సెల్(ద్విచక్ర వాహనం)ఢీకొన్న సంఘటన గురువారం సాయంత్రం నెలకొంది. రాజాపురం గ్రామం నుండి సత్తుపల్లి వైపు కారు వెళ్తుండగా, భాస్కరపురం గ్రామం నుండి పెంట్లం గ్రామానికి వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొన్నయని. స్థానికులు తెలియజేశారు. రోడ్డు ప్రమాదంలో టీవీఎస్ ఎక్సెల్ పై ప్రయాణిస్తున్న దామరచర్ల గ్రామానికి చెందిన తండు వెంకటేశ్వర్లు(53)ను కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్సు లో తరలించగా తండు వెంకటేశ్వర్లు మృతి చెందాడని వైద్యులు ధ్రువీకరించారని. భాస్కరపురం గ్రామానికి చెందిన దుగ్గిరాల వెంకటచరణ్ తేజా(13)కు చేతి మణికట్టు దగ్గర విరిగిందని. కుటుంబ సభ్యులు తెలిపారు. పెంట్లం గ్రామంలో ఉంటున్న పెద్దకుమార్తె రాచకొండ సుజాత భర్త రాచకొండ రామచంద్రం(లేట్)వద్దనే తండు వెంకటేశ్వర్లు, ఎల్లమ్మ దంపతులు కొద్ది నెలల నుండి నివసిస్తున్నారని. గ్రామస్తులు తెలిపారు. రోడ్డు ప్రమాద సంఘటనలో మృతి చెందిన మృతుడి కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.








# ఘనంగా వాజపేయి జయంతి...

**పాల్వంచ టౌన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త:**



భారత మాజీ ప్రధాని, భారత రత్న అటల్ బిహారి వాజపేయి 101 జన్మదిన కార్యక్రమం బూత్ నెంబర్ 84, పట్టణం లో వివిధ ప్రాంతాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... అటల్ జీ అవినీతి లేని పరిపాలన అందించారు. అందుకే అటల్ జీ పరిపాలన సూపరిపాలన అంటారు. అందుకే మోడీజీ జన్మదిన రోజును సూపరిపాలన దినోత్సవం గా జరుపుతున్నారు వాజపేయి పరిపాలన లో జాతీయ రహదారులు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు 4 వరస లైన్ నిర్మాణం జరిగింది. గ్రామీణ సడక్ యోజన ద్వారా 500 లోపు జనాభా ఉన్న గ్రామాలకి కూడా తారు రోడ్లు ద్వారా సమీప పట్టణాలకి అనుసంధానం చేసారు ప్రపంచ దేశాల ఆంక్షలు సైతం లెక్క చేయకుండా ప్రోక్రాన్ లో అణు పరీక్షలు నిర్వహించారు కార్గిల్ యుద్ధం లో పాకిస్తాన్ కి తగిన బుద్ధి చెప్పారు ఒక్క ఓటు తో ప్రభుత్వం కూలిపోయిన అనైతిక కార్యక్రమం ల ద్వారా ప్రభుత్వం కాపాడుకోలేదు మళ్ళీ ప్రజల తీర్పు కోరిన నిజాయితీ అటల్ జీ ది అని అన్నారు. ఈ కార్యక్రమం పాల్గొన్న వారు టౌన్ ప్రెసిడెంట్ రాపాక రమేష్ చింతలచెరువు శ్రీనివాస్ భూక్యా రవి నాయక్ కటికల రంజిత్, నాగరాజు, కళ్యాణ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోని సర్వమానవాళికి క్రీస్తు బోధనలు మార్గదర్శకం

**- క్రిస్మస్ సర్వలోక వేడుక - జ్ఞానులకు, సామాన్యులకు సమన్యాయం**

**- రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల**

**పాల్వంచ టౌన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త:** క్రిస్మస్ పండుగ సర్వలోక వేడుక అనీ, జ్ఞానులకు, సామాన్యులకు సమన్యాయం జరుగుతుందని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గురువారం పాల్వంచ మండలం పరిధిలోని నాగారం కాలనీలో జరిపిన క్రిస్మస్ వేడుకల్లో కొత్వాల ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. పాస్టర్లు గద్దల విజయ్ కుమార్, జోసెఫ్ లను సన్మానించారు. ఈ సందర్భంగా కొత్వాల క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి, మాట్లాడుతూ ప్రపంచంలోని సర్వమానవాళికి క్రీస్తు బోధనలు మార్గదర్శకం అని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలను కొత్వాల తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, నిర్వాహకులు తాపర్ల సమ్మయ్య, తేజావత్ రవి, కేలోత్ శివ, భూక్యా ప్రసాద్, గుగులోత్ అచ్చమ్మ, తేజావత్ వినోద్, బోడా ప్రసాద్, బానోత్ మంచా, బోడా వీరన్న, భూక్యా వినోద్ తదితరులు పాల్గొన్నారు.



## సెంట్రల్ అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్‌కు ఇరువురు న్యాయవాదులు ఎంపిక





మధిర డిసెంబర్ 25 (ప్రభాతవార్త) :

కేంద్ర ప్రభుత్వ అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్ కు ఇరువురు మధిర న్యాయవాదులు ఎంపికయ్యారు. మధిర బార్ కౌన్సిల్ కి చెందిన సీనియర్ న్యాయవాదులు దేవరపల్లి సుబ్రహ్మణ్యం వల్లపోతుకృష్ణారావు ఎంపికయ్యారు. మూడేళ్ల పాటు కమిటీలో సభ్యులుగా కొనసాగనున్న వీరు కేంద్ర ప్రభుత్వ పరిధిలోని పోస్టల్ రైల్వే శాఖ నేవీ ఎయిర్ఫోర్స్ ఇతర విభాగాలకు చెందిన కేసులకు వీరు ప్రాతినిధ్యం వహించనున్నారు. వీరి నియామకం పట్ల మధిర బార్ అసోసియేషన్ అభినందనలు తెలిపింది.




## క్రిస్మస్ వేడుకల్లో సిపిఎం నేతలు

**బోనకల్, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా సిపిఎం గ్రామ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. గురువారం ఉదయం సిపిఎం గ్రామ కన్వీనర్ చలమల అజేయ్ కుమార్ నాయకత్వంలో క్రిస్టియన్ సోదరులను కలిసి ఇటీవలి పంచాయతీ ఎన్నికల్లో దళితవాడలో ఉన్న 2,3 వార్డుల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు. సిపిఎం తరపున ఉప సర్పంచ్ గా గెలిచిన వల్లా కొండలరావుకు వార్డు లోని బూసి వినీత ఫోటోను బహికరించారు. గ్రామంలో అసంపూర్తిగా మిగిలిన అంబేద్కర్ విగ్రహం నిర్మాణం పూర్తి చేయాలని కోరగా ఆ బాధ్యత తీసుకుని రాజకీయాలకతీతంగా గ్రామస్థులందరి సహకారంతో పూర్తి చేయిస్తామని ఉప సర్పంచ్ వల్లా కొండల రావు హామీ ఇచ్చారు. బాలయేసు యూత్ కమిటీ వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బూసి



వెంకటేశ్వర్లు, మూడో వార్డు సభ్యులు, మాజీ ఉప సర్పంచ్ బోయినపల్లి పున్నయ్య, చలమల హరికిషన్ రావు, ఉస్నం వెంకటేశ్వర్లు, ఆదిమళ్ళ ప్రవీణ్, బూసి వినీత, శ్రీను, ధనమ్మ , దారెల్లి వెంకటేశ్వర్లు, బాలయేసు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రేమే మార్గం, సేవే ధర్మం

### - పినపాక ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 25:



ప్రతి ఒక్కరు శాంతి, ప్రేమ, సోదరభావం అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రేమే మార్గం, సేవే ధర్మం అని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండలంలో చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు



తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతి, ప్రేమ, సోదరభావం అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ప్రేమ, మనవత్వం, క్షమాభిక్షలు ప్రతీ మనిషిలో నిలవాలని ఆకాంక్షి ంచారు.నమ్మకం ఉన్న చోట దారి సులువు అవుతుందని అన్నారు. హృదయం సేవలో ఉన్నప్పుడు ప్రజల భవిష్యత్తు వెలుగుతుందన్నారు. ప్రేమను పంచే ధైర్యం, ప్రజలకు అండగా నిలిచే మనసు సేవను ఆచరణలో పెట్టే ప్రేరణివ్వాలని అన్నారు.అభివృద్ధి కార్యాచరణ, సమస్యల పరిష్కారంలో ప్రతి అడుగు ప్రజలతో - ప్రతి మాట అభివృద్ధికైఅనే సంకల్పంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, గణేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సొంతిల్లుతో జీవనం సురక్షితం

### - అదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

### - ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 25:

నిరుపేదలకు సొంతిల్లు జీవనం సురక్షి తం అవుతుందని కాంగ్రెస్ పార్టీ లక్ష్ ్యమని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మున్సిపాలిటీలోని శివలింగాపురంనకు చెందిన కొత్తపల్లి సత్యనారాయణ, కొత్తపల్లి ఉపేంద్ర లకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పేదల కన్నీళ్లు తుడిచేలా, వారి గౌరవాన్ని నిలబెట్టేలా పనిచేస్తోంది. ఇందిరమ్మ ఇల్లు అంటే ఇటుకలు కాదు - అది భరోసా, అది భవిష్యత్" అని పేర్కొన్నారు. ప్రజల



సంక్షేమమే రాజకీయంగా తమ లక్ష్ ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ సైదులు, నాయకులు బానోతూ లక్ష్మణ్, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, యూత్ కాంగ్రెస్ నాయకులు చైతన్య నాయుడు, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ కారం శివను సన్మానించిన నేషనల్ హ్యూమన్ రైట్స్ సభ్యులు

### - ఆదివాసీలు, అట్టడుగు వర్గాల ప్రజల అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్ష

**అన్నపురెడ్డివల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉత్కంఠ భరితంగా సాగిన గ్రామ పచాయతీల ఎన్నికల్లో... అన్నపురెడ్డిపల్లి మండలం, పెంట్లం గ్రామపంచాయతీ ప్రజల తీర్పుపొందిన సర్పంచ్ కారం శివ ను జాతీయ మానవ హక్కుల(నేషనల్ హ్యూమన్ రైట్స్)సభ్యులు బుధవారం సన్మానించారు.సర్పంచ్ స్వగృహంలో



శాలువాలతో సత్కరించి.శుభాకంక్షలూ తెలియజేశారు.నేషనల్ హ్యూమన్ రైట్స్ చైర్మన్ అలెం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలిచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని.ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు.గ్రామ అభివృద్ధితోపాటు నిరుపేద ఆదివాసీలు.అట్టడుగు వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని.ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. జాతీయ మానవ హక్కుల సంఘం తరపున తమ సహకారం ఉంటుందన్నారు. సన్మాన కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ బండిపల్లి కిరణ్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు సింగం పల్లి అప్పారావు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెక్రెటరీ దొడ్డపాక శివప్రసాద్, గ్రామస్తులు నర్సింగ్ సుధాకర్,కోర్సా నాగరాజు,కారం రమేష్,కోర్సా నాగరాజు,మడకం సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మానవాళి మనుగడకు ప్రభువు క్రీస్తు ఆశీస్సులు ఇవ్వాలి

### - ప్రభువు సందేశాన్ని ఆచరిస్తూ మనం జీవించాలి

### - బయ్యారం చర్చిలో ప్రార్థనల్లో పాల్గొన్న డిప్యూటీ సీఎం

మధిర డిసెంబర్ 25 ప్రభాతవార్త :



రాష్ట్ర దేశ ప్రజలకు ప్రపంచ మానవాళికి శాంతి సహజీవనంతో కూడిన మానవ మనుగడకు ఆయన ఆశీస్సులు ఇవ్వాలని ప్రభువును కోరుకుంటున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. పవిత్ర క్రిస్మస్ పండుగ ప్రత్యేక ప్రార్థనలను పురస్కరించుకొని ఆయన రెండు దశాబ్దాలుగా చేస్తున్న క్రమంలో ఏడాది కూడా మధిర మండలంలోని బయ్యారం ఆర్ సి ఎం చర్చిలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. చర్చి ఫాదర్ ఇమ్మానియేల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో గ్రామస్తులు ఇతర ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలతో కలిసి భట్టి విక్రమార్క పాల్గొని కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 125 సంవత్సరాల చరిత్ర కలిగిన బయ్యారం చర్చ్ మధిర నియోజకవర్గం లోనే కాక రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలకు ప్రభువు చూపిన మార్గంలో శాంతి సామరస్యంతో కూడిన జీవన విధానాన్ని అనుసరించే విధంగా ప్రత్యేకమైన ఆశీస్సులు అందించాలని ఆయన కోరారు. అలాగే దేవుని కృప ప్రజల ఆశీస్సులు లతో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలను రాష్ట్ర అభివృద్ధిని మరింత వేగవంతంగా నిర్వహించుకునే విధంగా శక్తిని ప్రసాదించాలని ఆయన ఆకాంక్షి ంచారు. ప్రజలందరూ భగవంతునిపై నమ్మకంతో చేసే ప్రతి ప్రార్థన భగవంతుడు చూపిన సత్యం ధర్మం అహింస మార్గాన్ని అనుసరిస్తూ తోటి వారి సంతోషానికి తనవంతు భాగస్వామ్యం కల్పించినప్పుడే ఆ ప్రార్థనలకు ఫలితం ఉంటుందని అన్నారు. బయ్యారం ఆర్సీఎం చర్చి 125 ఏళ్ల వేడుక కు ముస్తాబవుతున్న తరుణంలో ప్రపంచ వ్యాప్త ప్రజలందరికీ శాంతి సందేశాన్ని ప్రేమను ఆప్యాయతలను అనురాగాలను పంచే ఒక గొప్ప సందేశానికి కేంద్ర బిందువుగా నిలవాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కళ్యాణ చక్రవర్తి విశ్రాంత ఆర్మీ కమాండర్ చిలకబత్తిని ఆంటోని, బయ్యారం గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పలువురు సర్పంచులు కార్యక్రమంలో పాల్గొన్నారు. మధిర ఆర్సీఎం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు క్రిస్మస్ పర్వదినాన పురస్కరించుకొని పట్టణంలోని ఆర్సీఎం చర్చిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనలలో డిప్యూటీ సీఎం పాల్గొన్నారు.



# విద్యుత్ ఎంప్లాయిస్ కాలనీలో ఘనంగా క్రిస్మస్ సంబురాలు

**- కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణి...**

**పాల్వంచ టౌన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త:** పాల్వంచ పట్టణం గట్టాయిగూడెంలో గురువారం క్రిస్మస్ పండుగ సందర్భంగా కాలనీ వాసులందరూ ఘనంగా క్రిస్మస్ వేడుకలు కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకొని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీస్తు బోధనలను వివరించారు. ఈ కార్యక్రమంలో గుర్రం వెంకటరత్నం, లింగం చంద్ర రావు, సత్యనారాయణ, బంక మనోహర్, గంజి శ్రీను, కాంపాటి



ఈశ్వర రావు, గోధుమల కిరణ్ , ఆవుకు ప్రకాష్ పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన

**పాల్వంచ టౌన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త:**



శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో గురువారంను పురస్కరించుకొని దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశముల మేరకు అమ్మవారికి 108 సువర్ణ పుష్పములతో వైభవముగా



సువర్ణ పుష్పార్చన నిర్వహించబడినది. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించబడినవి. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించినారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావు, చెనిగారపు శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రత్యేక కృషి

**- సిపిఐ శాఖ కార్యదర్శి రాంబాబు**

**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త:**



నియోజకవర్గంలోని అన్ని పంచాయతీలు గ్రామాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా ఎమ్మెల్యే కొనన్నుని సాంబశివరావు పనిచేస్తున్నారని సిపిఐ గరీబ్ పేట శాఖ కార్యదర్శి రాంబాబు అన్నారు. గరిపేట పంచాయతీలో చేపట్టిన అభివృద్ధి పనుల శంకుస్థాపనలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే కూనని సాంబశివరావు నేతృత్వంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పాషా ఆశీస్సులతో పెదవి ఉన్న లేకపోయినా జనాలలో సమస్యలపై పోరాటం చేస్తామని ప్రజలకు ఎర్రజెండా ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు ప్రతి వార్డులో సిసి రహదారులు ఏర్పాటు చేస్తున్నామని దీనిపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు.

# ఎస్‌జీఎఫ్ ఉమెన్స్ గిల్డ్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు

**లక్ష్మీ మ్రదేవిపల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త:**



ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్(ఎస్ జీ ఎఫ్) ఉమెన్స్ గిల్డ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆధ్వర్యంలో గురువారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీ మ్రదేవిపల్లి



మండలం లోని అంగన్వాడి కేంద్రంలో క్రిస్మస్ కేక్ ను కట్ చేసి వేడుకలను నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలకు, తల్లులకు అల్పాహారాన్ని, కేకును, చాక్లెట్స్ బిస్కెట్స్, అరటి పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ మ్రదేవి పల్లి సర్పంచ్ తాటి అనిత, మహిళా శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్ రమాదేవి, ఎస్ జి ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లోగాని శ్రీనివాస్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వార్డు మెంబర్ చుంచు శ్రావణి, కళ్యాణ్, శ్రీ దేవి, శ్రావణి, ఉమెన్స్ గిల్డ్ ప్రతినిధులు జ్యోతి రాణి, అంజలి, కళ్యాణి, అంగన్వాడి టీచర్లు పుష్ప, చిన్నాదేవి, ఎస్జీఎఫ్ మెంబర్ శ్రీనివాసరావు, తదితరులు ఈ కార్యక్రమంలో

# కోడిగుడ్ల ధరకు రెక్కలు

**- సామాన్యుడికి అందనంత దూరంలో కోడిగుడ్లు**

**టేకులపల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త :** పేద మధ్యతరగతి ప్రజలకు అందనంత దూరంలో కోడిగుడ్ల ధరలు పెరగడంతో రోజు రోజుకు ధరలు పెరగడంతో సామాన్య ప్రజలపై భారంగా మారుతున్నాయి. కొద్ది నెలల క్రితం బహిరంగ మార్కెట్లో ఐదు రూపాయల నుండి ఆరు రూపాయల మధ్యలో విక్రయమైన కోడిగుడ్ల ధరలు ప్రస్తుతం ఎనిమిది రూపాయలకు చేరింది ఒక ట్రే 30 గుడ్లది గత కొన్ని రోజుల ముందు 160 నుండి 190 రూపాయలు ప్రజలకు అందుబాటులో ఉండేది నేడు అదే ట్రే గుడ్ల ధర 210 నుంచి 240గా గరిష్టంగా పెరగడంతో ఏం తినాలి అర్థం కాక ప్రజలు అయోమయంలో ఉన్నారు డిమాండ్ కు తగ్గిన ఉత్పత్తి లేకపోవడమే ప్రధాన కారణంగా తెలుస్తోంది కోడిగుడ్ల ధరలు పెరగడంతో సామాన్య ప్రజలకు గడ్డుకాలం ధరలు నియంత్రణలో లేకపోవడంతో సామాన్య వినియోగదారులకు బడ్జెట్ పూర్తిగా తలకిందులైనట్లు భావించాల్సిన పరిస్థితి రోజువారి ఆహారంలో వినియోగించే కోడిగుడ్ల ధరలు ఆకాశాన్ని అంటడంతో ఏం చేయాలో తిక్కుతోచని పరిస్థితులు సామాన్య ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు.



# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

**టేకులపల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త :** టేకులపల్లి మండలం సులానగర్ ఆర్.సి.యం చర్చ్ క్రిస్మస్ వేడుకల్లో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొన్నారు చర్చ్ ఫాదర్ మార్నేని ఆర్లయ్య ప్రత్యేక ప్రార్థనలు చేసి ఎమ్మెల్యేతో కలిసి కేక్ కట్ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ... క్రిస్మస్ పర్వదిన పురస్కరించుకొని ఏసుక్రీస్తు విశ్వాసులకు శుభాకాంక్షలు తెలిపారు శాంతి



ప్రేమ ప్రతిరూపం క్రిస్మస్ పండుగ అని అన్నారు.

# మండే వీర హన్మంతరావు తల్లి దశదిన కర్మల్లో పాల్గొన్న కొత్వాల

**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త:** కొత్తగూడెం కోఆపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు మండే హన్మంతరావు తల్లి సీతమ్మ ఇటీవల మరణించారు. సుజాతనగర్ మండలంలోని నాయకులగూడెం లో ఆమె స్వగృహంలో జరిగిన దశదిన కర్మల్లో రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, నివాళులర్పించారు. ఆమె కుమారులు, కుటుంబసభ్యులను పరామర్శించి, సంతాపం, సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ కాంగ్రెస్ నాయకులు మహీపతి రామలింగం, యర్రంశెట్టి ముత్తయ్య, కోండం వెంకన్న గౌడ్, పైడిపల్లి మహేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ సందర్భంగా ప్రేమ విందు

**పాల్వంచ టౌన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త:**



జై జీసస్ టీం ఆధ్వర్యంలో క్రిస్మస్ పురస్కరించుకుని పాల్వంచ పట్టణంలోని బస్టాండ్ సెంటర్ ఆటో స్టాండ్ వద్ద అన్నదానం(ప్రేమ విందు) నిర్వహించారు. ఈ సందర్భంగా కేటిపియస్ 5,6 దశల చీఫ్ ఇంజినీర్



పాల్గొని కేక్ కటింగ్ చేశారు. అనంతరం అన్నదానం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఈ మాట్లాడుతూ... ఏసుక్రీస్తు చూపిన మార్గం సర్వమానవళికి ఆచరణీయం అని, శాంతి, సహనం, ప్రేమ, ఇతరులపట్ల జాలి, సహాయ గుణం ఉండాలన్నారు. కార్యక్రమంలో ఏం.డేవిడ్, కాల్వ ప్రకాష్, గంగుల నరేందర్ రెడ్డి, సాలీ భాస్కర్, రోహిత్, రాజేందర్, సోమిరెడ్డి, ఆర్.సంజీవ్ కుమార్, మల్లేష్, కుమార్, శివ, అనంత్, సింధు తపస్వీ, వీరు నాయక్, తది తరులు పాల్గొన్నారు.

# వికాస్ పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**- క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన కరస్పాండెంట్ లావణ్య**

ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 25, ప్రభాతవార్త:






ఖమ్మం నగరంలోని గట్టయ్య సెంటర్ లో ఉన్న వికాస్ పాఠశాల లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మేరీ మాత, క్రిస్మస్ క్రిస్మస్ తాత, వేషధారణతో చిన్నారులు అలరించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా లావణ్య క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ జీసస్ యొక్క ప్రేమ, త్యాగం, అనురాగం విశిష్టతను తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని వాజ్ పాయ్ శతజయంతి ఉత్సవాలు

ఖమ్మం డిసెంబర్ 25, ప్రభాతవార్త:



మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజ్ పాయ్ శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఖమ్మం వన్ టౌన్ అధ్యక్షులు గడీల నరేష్ అధ్యక్షతన, వన్ టౌన్ కార్యాలయం వద్ద బీజేపీ నాయకులు, స్థానికులు, కార్యకర్తల తో కలిసి ఘనంగా నిర్వహించారు. భారతదేశ ఔన్నత్యాన్ని ముందుచూపుగానే ఆలోచించి వారు ఎంచుకున్న అభివృద్ధి పథకాలను ముందుగానే రచించుకొని భావితరాలకు అందించడంలో అదే మార్గాన్ని ఇప్పుడు యువత ప్రతి ఒక్కరు వాజ్పేయిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా మీడియా కన్వీనర్ నెల్లూరి బెనర్జీ, జిల్లా నాయకులు బండ్ల రిగాన్ ప్రతాప్, తుమ్మ శివ, పొట్టిమూతి జనార్దన్, బండారు శ్రీను, ప్రధాన కార్యదర్శి పాలేపు రాము, బొడ్ల శ్రీను, కడదుల ప్రభాకర్, ముమ్మడి నరేష్ దేవి, స్వప్న, లోడంగి సత్యనారాయణ, రామ్మోహన్, ప్రవీణ్ పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఉత్సాహంగా 2కే రన్

**ఖమ్మం డిసెంబర్ 25, ప్రభాతవార్త:** భారత రాజకీయ యవనికపై చెరగని ముద్ర వేసిన ధ్రువతార, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి 100వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం ఖమ్మం లో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని నగరంలో బిజెపి శ్రేణులు భారీ 2కే రన్ ర్యాలీని నిర్వహించారు. దేశం గర్వించదగ్గ గొప్ప నాయకుడి ఆశయాలను స్మరిస్తూ, యువతలో స్ఫూర్తిని నింపే లక్ష్యంతో సాగిన ఈ కార్యక్రమం నగరవాసులను విశేషంగా ఆకట్టుకుంది. అటల్ బీహార్ వాజ్పేయి శతజ ఉత్సవ సమితి అధ్యక్షులు దిద్దుకూరు వెంకటేశ్వరరావు , ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి నేతృత్వంలో ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియం వేదికగా ప్రారంభమైన ఈ 2కే రన్ ర్యాలీ ఒక పండుగ వాతావరణాన్ని తలపించింది. ఉదయాన్నే స్టేడియం వద్దకు చేరుకున్న వందలాది మంది యువకులు, విద్యార్థులు, రాజకీయ నేతలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో ఆ ప్రాంతం కోలాహలంగా మారింది. వాజపేయి చిత్రపటాలతో, జాతీయ జెండాలతో అలంకరించిన ఈ ర్యాలీని ప్రముఖులు జెండా ఊపి ప్రారంభించారు. సర్దార్ పటేల్ స్టేడియం నుంచి ప్రారంభమైన ఈ రన్ నగరంలోని ప్రధాన వీధుల గుండా సాగుతూ జిల్లా పరిషత్ సెంటర్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు, నల్గొండ జిల్లా ఇన్చార్జి మాజీ అధ్యక్షులు ఉదయ ప్రతాప్ తదితరులు వాజ్పేయి సేవలను గుర్తు చేశారు. అటల్ బిహారీ వాజపేయి కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదని, ఆయన ఒక గొప్ప కవి,



దార్శనికుడు, దేశ భక్తుడని కొనియాడారు. ఆయన ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో దేశం అణుశక్తి రంగంలో, రవాణా రంగంలో సాధించిన ప్రగతి అద్భుతమని వారు గుర్తుచేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలను అనుసంధానించేలా ఆయన చేపట్టిన పథకాలు నేటికీ దేశాభివృద్ధికి వెన్నెముకగా నిలుస్తున్నాయని అభివర్ణించారు. ర్యాలీ సాగినంత పొడవునా "అటల్ జీ అమర్ రహే" అనే నినాదాలతో ఖమ్మం వీధులు మారుమోగాయి. యువత పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వాజపేయి చూపిన క్రమశిక్షణ, దేశభక్తి, నిబద్ధతను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని, అదే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అటల్ బీహార్ వాజ్పేయి రాష్ట్ర సమన్వయ కన్వీనర్ జి. విద్యాసాగర్, సుబ్బారావు, నంబూరు రామలింగేశ్వర రావు, కొత్త వెంకటేశ్వరావు, వీరెల్లి రాజేష్, సరస్వతి, రజినీ రెడ్డి, అనిత, అల్లిక అంజయ్య, జ్వాల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# అటల్ జీ ఆశయాల బాటలో నవ భారతం భారతం

- రాజకీయ యవనికపై అజాతశత్రువు అటల్ కార్యకర్తలే పార్టీకి ప్రాణం
- అటల్ స్ఫూర్తితో ప్రజాక్షేత్రంలోకి వెళ్లండి
- భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల కో ఇన్చార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి

**ఖమ్మం డిసెంబర్ 25, ప్రభాతవార్త:** భారత రాజకీయ చరిత్రలో చెరగని ముద్ర వేసిన మహోన్నత వ్యక్తి, భారత రత్న అటల్ బిహారీ వాజ్‌పేయి ఆశయ సాధనే లక్ష్యంగా ప్రతి కార్యకర్త నడుం బిగించాలని భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, కర్ణాటకతమిళనాడు రాష్ట్రాల కోఇన్చార్జ్ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా గురువారం ఖమ్మం జిల్లాలో ఆయన సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా నగరంలోని ఐఎంఏ హాల్‌లో నిర్వహించిన భారీ కార్యకర్తల సమావేశంతో పాటు, జిల్లా బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అటల్ జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ప్రసంగించారు. అటల్ బిహారీ వాజ్‌పేయి కేవలం ఒక పార్టీకి సంబంధించిన నాయకుడు మాత్రమే కాదని, ప్రపంచ దేశాల ముందు భారతదేశం తల ఎత్తుకునేలా చేసిన యుగపురుషుడని కొనియాడారు. 1998లో పోఖ్రాన్ అణు పరీక్షల ద్వారా అగ్రరాజ్యాల ఆంక్షలను ధిక్కరించి భారతదేశాన్ని అణుశక్తి సంపన్న దేశంగా మార్చిన ధీశాలి అటల్ జీ అని ఆయన గుర్తుచేశారు. ఒక పక్క పొరుగు దేశాలతో శాంతిని కోరుతూనే, మరోపక్క కార్గిల్ యుద్ధంలో శత్రువుల వెన్ను విరిచిన అపర చాణక్యుడు వాజ్‌పేయి అని ఆయన అభివర్ణించారు. దేశ ప్రగతికి దిక్సూచిగా నిలిచిన స్వర్ణ చతుర్భుజి రహదారుల నిర్మాణం, గ్రామీణ ప్రాంతాల్లో రవాణా విప్లవాన్ని తెచ్చిన ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన వంటి పథకాలు అటల్ జీ దార్శనికతకు నిదర్శనాలని ఆయన ఉద్ఘాటించారు. వాజ్‌పేయి పునాది వేసిన ఖిఅంత్యోదయఖి సిద్ధాంతమే నేడు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి మార్గదర్శకంగా నిలుస్తోందని పొంగులేటి పేర్కొన్నారు. పేదలకు గూడు, విద్య, వైద్యం అందాలన్న అటల్ జీ కలలను సాకారం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఆయన వివరించారు. సిద్ధాంతాల కోసం రాజీ పడని రాజనీతిజ్ఞుడు, పార్లమెంటరీ ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడిన అజాతశత్రువు వాజ్‌పేయి అని, ఆయన నడక, నడత ప్రతి రాజకీయ నాయకుడికి పాఠ్యపుస్తకమని ప్రశంసించారు. విపక్ష నాయకులు సైతం ఆయన ప్రసంగాలను మౌనంగా వినేవారని, అంతటి గొప్ప వక్తృత్వ చాతుర్యం ఆయన సొంతమని పొంగులేటి గుర్తుచేసుకున్నారు. ఖమ్మం జిల్లాలో పార్టీ బలోపేతంపై దిశానిర్దేశం చేస్తూ, కార్యకర్తలు అటల్ జీ



స్ఫూర్తితో ప్రతి గడపకూ పార్టీ సిద్ధాంతాలను తీసుకెళ్లాలని సూచించారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న శక్తులపై పోరాడాలని సూచించారు. రాబోయే రోజుల్లో ఖమ్మం జిల్లాలో బీజేపీ జెండా రెపరెపలాడడమే అటల్ జీకి ఇచ్చే నిజమైన నివాళి అని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోతెలంగాణ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు, నల్గొండ జిల్లా ఇన్చార్జి మాజీ అధ్యక్షులు ఉదయ ప్రతాప్, అటల్ బీహార్ వాజ్పేయి రాష్ట్ర సమన్వయ కన్వీనర్ జి. విద్యాసాగర్, సుబ్బారావు, నంబూరు రామలింగేశ్వర రావు, కొత్త వెంకటేశ్వరావు, అటల్ బీహార్ వాజ్పేయి శతజ ఉత్సవ సమితి అధ్యక్షులు దిద్దుకూరు వెంకటేశ్వరరావు , ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, వీరెల్లి రాజేష్, సరస్వతి, రజినీ రెడ్డి, అనిత, అంజయ్య, జ్వాల, తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా గుట్టల బజార్ క్యాథలిక్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు

ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 25 ప్రభాతవార్త:




క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని స్థానిక గుట్టల బజారు విచారణ సెయింట్ జోసెఫ్ కో-కేథడ్రల్ చర్చ్ ఖమ్మం పీఠం నందు క్రిస్మస్ పండుగ సంబరాలు అంబరాన్ని అంటాయి . క్రీస్తు జన్మదినాన్ని జరుపుటకు భక్తులు వేలాదిగా అర్ధరాత్రి ప్రార్థనలో పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో విచారణ గురువులు శ్రీ తలపనేని అంతోని పండుగ దివ్య బలి పూజను సమర్పించారు . తన ప్రసంగంలో 2025 సంవత్సరాల క్రితం సమస్త మానవాళి రక్షణ కొరకై ఏసుప్రభు మరియమాత గర్భమున జన్మించి . ఈ లోకానికి వెలుగుగా అవతరించినారు . ప్రపంచ మంతట ఏసుక్రీస్తు జన్మదిననే కొనియాడుతున్న వేళ ఆ బాల యేసుని యొక్క దీవెనలు సమస్త జనులపై ఉండాలని ప్రార్థించారు . ప్రతి ఒక్కరూ ప్రేమ , దయ కనికరము క్షమా అనే గుణాలతో ఎదగాలని తెలిపారు . ప్రత్యేకంగా సంఘస్తులు యొక్క శ్రేయస్సు కొరకు ప్రార్థించారు . అదేవిధంగా ఈ పండుగను జరుపుకొనుటకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో సంఘస్తులు , కమిటీ సభ్యులు , సిస్టర్స్ , బ్రదర్స్ పాల్గొన్నారు .



## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**పినపాక, ప్రభాతవార్త, డిసెంబర్ 25:**

క్రిష్టమస్ సందర్బంగా గురువారం మండల వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలోని చర్చిలు వద్ద పాస్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మిఠాయిలు పంచుకున్నారు. క్రిస్మస్ వేడుకలు సోదరభావం, ఐక్యతను ప్రతిబింబించేలా ఉత్సాహంగా కొనసాగాయి. పలు పంచాయతీలో నూతనంగా ఎన్నుకోబడిన పంచాయతీ సర్పంచులు క్రిస్మస్ సందర్భంగా క్రిస్టియన్ సోదరులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.






## ఎన్నికల ఖర్చుల వివరాలు తెలియజేయాలి

**- ఎన్నికల వ్యయ అధికారి వీరేష్ బాబు**

**పినపాక, ప్రభాతవార్త, డిసెంబర్ 25:**



మండల పరిధిలోని 23 గ్రామపంచాయతీలలో స్థానిక ఎన్నికలలో పోటీ చేసిన సర్పంచ్, వార్డు సభ్యులందరూ తమ ఎన్నికల ఖర్చులకు సంబందించిన వివరాలను సమర్పించాలని ఎన్నికల వ్యయ అధికారి వీరేష్ బాబు కోరారు. ఎన్నికలలో ఖర్చు చేసిన వివరాలు, వ్యయ నిర్వహణ పుస్తకాలు, బ్యాంక్ అకౌంట్ స్టేట్మెంట్స్ మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయంలో డిసెంబర్ 29లోగా సమర్పించాలన్నారు. సర్పంచ్ అభ్యర్థులు అయితే ప్రచారం కోసం అనుమతి తీసుకున్న వాహనం, మైక్, ర్యాలీల ఖర్చులను తెలపాలన్నారు. లేనిపక్షంలో ఐదు సంవత్సరాలు ఎటువంటి ఎన్నికల్లో పోటీ చేయడానికి అర్హత ఉండదని తెలిపారు. సభ్యులు సకాలంలో సరైన ధ్రువపత్రాలు సమర్పించాలని అయన కోరారు.

## మాజీ ప్రధాని వాజపేయి జయంతి వేడుకలు

**అశ్వాపురం, ప్రభాతవార్త డిసెంబర్ 25:**



భారత రత్న, మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పేయి 101 వ జన్మదినోత్సవాన్ని అశ్వాపురం మండలంలో వాజ్ పాయి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి వారి సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్బంగా మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ముస్కు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వాజ్ పేయి గొప్ప రాజనీతిజ్ఞుడని వారు ప్రధానిగా కొనసాగిన సమయంలో వారు చేపట్టిన ఆర్థిక సంస్కరణల ద్వారా టెలికం ఐటీ రంగాలలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయని అన్నారు. గ్రామీణ సడక్ యోజన పథకాన్ని ప్రవేశపెట్టి గ్రామీణ ప్రాంతాల్లో రహదారులను ఏర్పాటు చేశారని, పార్లమెంట్లో తన ప్రసంగంతో అందరిని మంత్రముగ్ధుల్ని చేసేవాడనన్నారు. అణు పరీక్షలు నిర్వహించి భారతదేశ సత్తాను ప్రపంచానికి చాటి చెప్పారని, వారు దేశానికి చేసిన సేవలకు గాను 2015 లో భారత ప్రభుత్వం భారత రత్న బిరుదు తో సత్కరించిందని, వారి జన్మదినాన్ని సుపరిపాలనదినోత్సవం గా జరుపుకుంటున్నామని, నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పనిచేసిన వారి జీవితం అందరికీ ఆదర్శనీయమని వారి ఆశయ సాధన కోసం ప్రతీ కార్యకర్త కృషి చేయాలని పేర్కొన్నారు. తదనంతరం సీతారాంపురం గ్రామంలోని మానవీయ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పాలు పండ్లు రొట్టెలు అందించారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తాటిపాముల ఐలయ్య, సురకంటి లింగారెడ్డి, మండల నాయకులు కొల్లులింగారెడ్డి, మాదిరెడ్డి వెంకటరెడ్డి, బూత్ అధ్యక్షులు పసునూరి సురేష్ ఏనుగు సందీప్ రెడ్డి కొత్త చంద్రారెడ్డి యాస సురేష్ కొమురెల్లి శ్రీనివాసరెడ్డి కోసూరి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**పినపాక, ప్రభాతవార్త, డిసెంబర్ 25:**

మండల పరిధిలోనిమల్లారం గ్రామానికి చెందిన కుంజ లక్ష్మయ్య (40) అనారోగ్య కారణం తో మరణించారు. విషయం తెలుసుకున్ స్థానిక సర్పంచ్ ఇర్ప సాంబశివరావుఉప సర్పంచ్ రాధాబాయి బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శిపోలిశెట్టి సత్తిబాబు బాధిత కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సాహయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశాలతో బాధితి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలోఎస్సీ సెల్ అధ్యక్షుడు గుదిగొండ రామకృష్ణ, కోడి రెక్కల రమేష్, మేకల నరసింహారావు, సోయం చుక్కయ్య, ఎస్కే ఖాదర్ బాబు, మేకల సాంబ, తాతినేని గణేష్ రావు, తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**పినపాక, ప్రభాతవార్త, డిసెంబర్ 25:**

మండల పరిధిలోని మల్లారం గ్రామానికి చెందిన కొమరం రామారావు తల్లి అనారోగ్యకారంతో మరణించింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి బాధ్యత కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమరం వెంకటేశ్వర్లు, చందా వరప్రసాద్, కొమరం నారాయణ, పడిగా సాయి, జిమ్మిడి సుమన్, కొమరం రాంబాబు, కొమరం నారాయణ, పోలిపోయిన బాబురావు. రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## అత్యంత భక్తి శ్రద్దలతో చర్చీల్లో ప్రత్యేక ప్రార్థనలు

**- ఘనంగా ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు**

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 25:**

ప్రపంచానికి కరుణ శాంతి ప్రేమని పరిచయం చేసిన కరుణామయుడు క్రీస్తు ఏసు జన్మదిన వేడుక సందర్భంగా నిర్వహించుకునే క్రిస్మస్ పండుగని మణుగూరులో గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు.





. శివలింగాపురం లోని సెయింట్ లూకా చర్చి, అశోక్ నగర్ లోని జాన్ చర్చి, మంగళవారం చర్చి, సీఎస్ఐ పీవీ కాలనీ చర్చితో పాటు బాపనకుంట, పగిడేరు, రామానుజవరం తదితర గ్రామాల్లో తెల్లవారుజాము నుంచే క్రిస్మస్ ఆరాధనలు ప్రత్యేకంగా నిర్వహించారు. యూత్ సభ్యులు పోటీ పడి చర్చి లను మిరమిట్లు గొలిపే విద్యుత్ కాంతులతో సర్వాంగ సుందరంగాతీర్చిదిద్దారు .పాస్టర్లు ఏసుక్రీస్తు జన్మదిన విశిష్టతను వివరించారు. అశోక్ నగర్ లోని జాన్ చర్చి లో క్రిస్మస్ వేడుకలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చర్చి కమిటీ సభ్యులు ఎమ్మెల్యే పాయం ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.



## శ్రీరామ కళ్యాణానికి కోటి గోటి తలంబ్రాలు సేకరణ

**అశ్వాపురం, ప్రభాతవార్త డిసెంబర్ 25 :**

శ్రీ సీతారామచంద్రస్వామి వారికి వచ్చే యేడాదిలో నిర్వహించే కల్యాణ మహోత్సవానికి గోటి తలంబ్రాలకు వరికోతను మొండికుంట సర్పంచి మర్రి సంధ్య మల్లారెడ్డి ప్రారంభించారు. మొండికుంట లోని శ్రీ శ్రీ సీతా రామచంద్రస్వామి కళ్యాణానికి కోటి గోటి తలంబ్రాలు కాకతీయుల కాలం నాటి నీటి వనరు తుమ్మలచెరువు క్రింద పండినటువంటి వరి పంట చేతికి వచ్చిన సందర్భాన పంటను తలంబ్రాల సేకరణ కోసం ఈ రోజు వరి కోసి సేకరించామన్నట్లు సర్పంచ్ తెలిపారు. త్వరలో మొండికుంట రామాలయంలో ఈ వడ్లు వలిచేందుకు భక్తులకు ధాన్యాన్ని పంచనున్నట్లు తెలిపారు. ఈ వడ్లు వలిచే కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని పేర్కొన్నారు. భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ వడ్లు వలిచి కోటి గోటి తలంబ్రాల తయారీలో స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని, తద్వారా ఆ సీతారామచంద్రస్వామి వారి కృపకు పాత్రులు కావాలని సర్పంచ్ మర్రి సంధ్యమల్లారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు యానాల లావణ్య, తులసి సృజన, బద్దం కళావతి, రాగం పవిత్ర,, తూము రమాదేవి, సోమా ప్రగతి, తోట స్రవంతి, తోట శంకుతల, తదితరులు పాల్గొన్నారు.



## ఆపదలో అపన్నహస్తం

**- ఆర్థిక సాయం అందించిబిన ఆర్ ఎస్ నాయకులు**

**అశ్వాపురం, ప్రభాతవార్త డిసెంబర్ 25:**

మొండికుంట గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన సిరసవాడ శ్రీనివాస్ దశదిన కర్మల సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి ఆ నిరుపేద కుటుంబానికి బి ఆర్ ఎస్ నాయకులు కాసరబాద శ్రీనివాస్ 3000 రూపాయలు, మర్రి అశోక్ రెడ్డి 3000 రూపాయలను ఆర్థికసాయం గా అందించారు.



# గ్రామ అభివృద్ధికి పాటుపడుతా

**-రేగులగూడెం సర్పంచ్ పాగె ఆమని-రుక్కయ్య(సురేష్)**

**-అట్టహాసంగా సర్పంచ్‌గా బాధ్యతల స్వీకరణ**

**-పంచాయతీలో ప్రత్యేక పూజల నిర్వహణ**

కాటారం, డిసెంబర్ 25, ప్రభాతవార్త





గ్రామ అభివృద్ధికి ఎల్లవేలలా పాటుపడుతానని రేగులగూడెం సర్పంచ్ పాగె ఆమని-రుక్కయ్య(సురేష్) తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన వారికి అట్టహాసంగా ఈనెల 22 సోమవారం ప్రత్యేక అధికారులతో ప్రమాణ స్వీకారం చేయించారు. కాగా గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పాలకవర్గం, పంచాయతీ సిబ్బంది, స్థానిక పెద్దల సమక్షంలో బాధ్యతలు చేపట్టినట్లు ప్రకటించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..రేగులగూడెం గ్రామ పంచాయతీ అభివృద్ధికై నిరంతరం పాటుపడుతానని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా రేగులగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో సమస్యల పరిష్కారం కోసం పాలకవర్గం సమిష్టి నిర్ణయంతో ముందుకు సాగడం జరుగుతుందని తెలిపారు. కాగా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతన పాలకవర్గానికి, మాజీ సర్పంచ్ అయిలినేని నవీన్‌రావులకు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాలారపు వెంకటస్వామి, పాలకవర్గ సభ్యులు, రేగులగూడెం మాజీ సర్పంచ్ అయిలినేని నవీన్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పిల్లమారి రమేష్, పిల్లమారి నరేష్, గంధం బాలరాజు, తూటి నారాయణ, అన్నవేన భీమరాజు, కాల్వపెల్లి గట్టయ్య, దావు రాజేందర్ రెడ్డి, నూకల సారయ్య, అన్నవేన సమ్మయ్య, తూటి మనోహర్, మాచర్ల రవీందర్, కాల్వపెల్లి బుచ్చయ్య, తూటి సారయ్య తదితరులు ఉన్నారు.

# నెరవేరిన దశాబ్దాల కల

**-బెగులూరు-గోదావరి రహదారికి రూ.2.50కోట్లు మంజూరు..**

**-నిధులు మంజూరు చేసిన మంత్రి శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు..**

**-కట్కం అశోక్, ఆకుల రాజయ్య ఆధ్వర్యంలో శ్రీధర్‌బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం**

మహదేవపూర్, డిసెంబర్ 25, ప్రభాతవార్త



గోదావరి రహదారికి భారీగా నిధులు మంజూరు చేసిన ఐటి మినిస్టర్ శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలను బెగులూరు గ్రామస్థులు తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని బెగుళూరు గ్రామానికి భారీగా నిధులు మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్‌బాబుకి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. బెగుళూరు రైతులు, గ్రామ ప్రజలు ఎన్నో సంవత్సరాల పాటు గోదావరి రహదారి మీదుగా పని నిమిత్తం ఈ రహదారి గుండానే ప్రయాణం సాగిస్తూ వుంటారని, ఈ క్రమంలో ఈ రహదారి వెంట పోవాలి అంటే ఇబ్బందులు పడేవారన్నారు. వర్షాకాలం వస్తే చాలు ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడుతు ప్రయాణం సాగించేవారన్నారు. ఈ సందర్భంగా బెగుళూరు గ్రామస్థులకి గోదావరి రహదారి కల కొద్ది రోజులలో నెరవేననుందని, బెగుళూరు ఎల్‌అండ్‌టీ రోడ్డు నుండి గోదావరి హనుమాన్ టెంపుల్ వరకు,"రెండు కోట్ల యాభై లక్షల" రూపాయిలతో బిటి రోడ్డు మంజూరు చేయించినందుకు తెలంగాణ రాష్ట్ర ఐటి మినిస్టర్ దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకి, టిపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబుకి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. గురువారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు కట్కం అశోక్, గ్రామ సర్పంచ్ ఆకుల రాజయ్య, ఉప సర్పంచ్ సదానంద చారి ఆధ్వర్యంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో రైతులు, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల ఉపాధ్యక్షుడు ముల్కల పోచమల్లు, మండల అధికార ప్రతినిధి బుర్రి శివరాజ్, గ్రామ శాఖ అధ్యక్షుడు చల్లా తిరుపతి, కాంగ్రెస్ నాయకులు చిప్ప జయంత్, వార్డు సభ్యులు ఆకుల రాము, పర్తిరెడ్డి లక్షి ్మ, పంతంగి శ్రీను, దోమల రాజేష్, గ్రామ పెద్దలు రమణయ్య, మాజీ సర్పంచ్ కొయ్యల పోచయ్య, మాజీ ఉప సర్పంచ్ కారు తిరుపతి, మనిపెల్లి రాజయ్య, మంద లచ్చయ్య, ముత్యాల పాపయ్య, ముత్యాల మల్లగౌడ్, దారం రమేష్, పంతంగి చెంద్రం, డాక్టర్ రమేష్, గాయ సంతోష్, ఆకుల శ్రీధర్, పోలు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి సైన్స్ సమ్మేళనానికి ప్రభాకర్ రెడ్డి, మడ్క మధు

**-సైన్స్ సమ్మేళనానికి ఎంపికైన టీచర్లపై అభినందనల జల్లు**

**-నేటి నుండి తిరుపతిలో జరుగనున్న విజ్ఞాన సమ్మేళనం**

**-హర్షం వ్యక్తం చేసిన మండల విద్యాధికారి ప్రకాష్ బాబు**

మహదేవపూర్, డిసెంబర్ 25, ప్రభాతవార్త



భారతీయ విజ్ఞాన సమ్మేళనం 2025కు జిల్లా ఉపాధ్యాయులకు ఆహ్వానంఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతిలో నేటి నుండి 29 వరకు భారతీయ విజ్ఞాన పరంపర సమాజంలోకి తీసుకొని వెళ్లాలనే ఉద్దేశ్యంతో నిర్వహిస్తున్న భారతీయ విజ్ఞాన సమ్మేళనం-2025 కార్యక్రమంలో పాల్గొనేందుకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలకేంద్రానికి చెందిన బాలుర పాఠశాల సైన్స్ టీచర్ బి.ప్రభాకర్ రెడ్డి, బాలికల పాఠశాల సైన్స్ టీచర్ మడ్క మధు ఆహ్వానించబడ్డారని గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యాధికారి ముద్రమళ్ల రాజేందర్ అనుమతితో భారతీయ విజ్ఞాన సమ్మేళనం-2025లో పాల్గొని బయోడైవర్సి టీ కన్సర్వేషన్(జీవ వైవిధ్యం సంరక్షణ) అనే అంశంపై ప్రభాకర్ రెడ్డి పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ఇవ్వను న్నారు. అదేవిధంగా మడ్క మధు ఐబ్రోకోడింగ్ ఉపయోగాలు అనే అంశంపై తణ్మయి, స్నిగ్ధ అనే విద్యార్థులతో కలిసి పోస్టర్ ప్రెసెంటేషన్ చేయనున్నారు. జిల్లా తరుపున మండలానికి చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు ఆహ్వానించబడడం గర్వించదగ్గ విషయమని మండల విద్యాధికారి ప్రకాష్ బాబు, మహాదేవపూర్ ఉభయ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, సహచర ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# అణుశక్తితో భారత సత్తాను చాటిన ధీశాలి అటల్ జీ

**- బీజేపీ పట్టణ కార్యాలయంలో ఘనంగా వాజ్‌పేయి జయంతి వేడుకలు..**

**- గ్రామీణ భారత అభివృద్ధికి బాటలు వేసిన మహనీయుడు**

ఇల్లందు అర్బన్, డిసెంబర్ 25, ప్రభాతవార్త:



భారత రత్న, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకుని పట్టణ బీజేపీ కార్యాలయంలో వేడుకలు అంబరాన్నంటాయి. పట్టణ అధ్యక్షురాలు సుచిత్ర పాసి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి దోమల మహేశ్వర్ మాట్లాడుతూ, అటల్ బిహారీ వాజ్‌పేయి భారతదేశం గర్వించదగ్గ మహోన్నత దార్శనీకుడని కొనియాడారు. భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడిగా పార్టీకి గట్టి పునాదులు వేసి, దేశ రాజకీయాల్లో చెరగని ముద్ర వేశారని అన్నారు.అభివృద్ధికి చిరునామా వాజ్‌పేయి.దేశ ప్రధానిగా అటల్ జీ చేపట్టిన సంస్కరణలు భారతదేశ ముఖచిత్రాన్ని మార్చాయని మహేశ్వర్ పేర్కొన్నారు. ముఖ్యంగా.. ఖిప్రధాన్ మంత్రి గ్రామీణ సడక్ యోజనఖి ద్వారా మారుమూల పల్లెలను సైతం నగరాలతో అనుసంధానించారు. ఖిసర్వశిక్షా అభియాన్‌ఖి పథకం ద్వారా దేశంలోని ప్రతి బిడ్డకు చదువు అందేలా కృషి చేశారు. జాతీయ రక్షణ. పొక్రాన్ అణు పరీక్షలను నిర్వహించి, ప్రపంచ అగ్రరాజ్యాల ముందు భారత శక్తిని చాటిచెప్పిన ధీశాలి అని గుర్తుచేశారు.ప్రతిపక్ష నేతలు సైతం మెచ్చే ఖిఅజాతశత్రువుఖిగా, ఉత్తమ పార్లమెంటేరియన్‌గా వాజ్‌పేయి అందించిన సేవలు చిరస్మరణీయమని ఆయన వివరించారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలనిపిలుపునిచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు:ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మిరియాల వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మావునూరి మాధవ్, జిల్లా ఓబీసీ నాయకులు శాసనాల రామయ్య, జిల్లా మహిళా మోర్చా నాయకురాలు పెద్దబోయిన సునీత, పట్టణ నాయకులు శివకుమార్ ఖండేల్ వాల్, రేవల్ల సందీప్, రాజ్ కుమార్ పాసి, డికె శ్రీనివాస్, కీర్తి ప్రసాద్ తదితర ముఖ్య నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ జెడ్పీ చైర్మన్ తుల ఉమ జన్మదిన వేడుకలు

భీమారం, ప్రభాతవార్త :

భీమారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిషత్ మాజీ జెడ్పీ చైర్మన్ తుల ఉమ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ పార్టీ భీమారం మండల యువజన విభాగం నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పార్టీ ఆవిర్భావం నుంచి తుల ఉమ చేసిన ప్రజాసేవలను ప్రశంసించారు. జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి, ప్రజల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆమె కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. భవిష్యత్తులో కూడా పార్టీకి మరింత సేవలందించాలని ఆకాంక్షి ంచారు. మండల నాయకులు, యువజన విభాగం ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసులు దాడి

**ముగ్గురు అదుపులో,పరారీలో నలుగురు పేకాట, కోడి**

**పందాలు ఆడితే కఠిన చర్యలు ఎస్సై సాయి కిషోర్ రెడ్డి**

*దమ్మపేట రూరల్ డిసెంబర్ 25 (ప్రభాతవార్త) :*
పేకాట స్థావరం పై పోలీసులు దాడి చేసి కేసు నమోదు చేసిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి వివరాలు తెలిపిన ప్రకారం మండల పరిధిలోని నాగుపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న వ్యక్తులపై దాడి చేసి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. మరో నలుగురు పరారీలో ఉన్నారని వారి వద్ద నుంచి రూ :4900 నగదు, 52 పేక ముక్కలు, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్న మన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. నూతన సంవత్సరం, సంక్రాంతి పర్వదినాలను పురస్కరించుకుని జూదం ఆడిన, కోడిపందాలు నిర్వహించిన చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గత మూడు సంవత్సరాలలో జూదంలో దొరికిన 80 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేశామన్నారు. జూదం, కోడిపందాలు ఆడుతున్న వారి వివరాలు తెలిస్తే డయల్ 100 కానీ లేదా దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి 871 268 2065 నెంబర్ కి ఫోన్ చేసి తెలపాలన్నారు. తెలిపిన వారు వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. మండలంలోని గ్రామ ప్రజలు కోడిపందాలు, పేకాట ఆడకుండా పోలీసులకు సహకరించాలని కోరారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న తాటి

*దమ్మపేట రూరల్ డిసెంబర్ 25 (ప్రభాతవార్త) :*
మండల పరిధిలోని అంకంపాలెం క్రిస్మస్ వేడుకల్లో అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి



వెంకటేశ్వర్లు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం చర్చి ఫాదర్స్ తో కలిసి కేక్ కట్ చేశారు. వారిని ఉద్దేశించి తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్రిస్మస్ అంటే ప్రేమ, శాంతి, సంతోషాలని నింపే పండగని క్రైస్తవులందరూ సంతోషాలు నడుమ ఈ క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలన్నారు. అనంతరం చర్చి ఫాదర్స్ శాలువా తో తాటి వెంకటేశ్వర్లు ను సత్కరించారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, పెనుబల్లి రమేష్, కారం సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలన దురంధరుడు మాజీ ప్రధాని వాజ్ పేయి

**ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల వెంకట్ నారాయణ**

*కామేపల్లి, డిసెంబర్ 25 (ప్రభాతవార్త):*
మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయిసుపరిపాలన దురంధరుడని ఓబీసీ మో ర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల వెంక ట్ నారాయణ,గిరిజన మోర్చా రాష్ట్ర నా యకులు భూక్య శ్రీను నాయక్ అన్నారు.వాజ్ పేయి జయంతిని జాతీయ సుప రిపాలన దినోత్స వంగా కామేపల్లి మండ లం ముచ్చర్ల,జాస్తిపల్లి గ్రామాల్లో గురువా రం ఘనంగా నిర్వహించారు.ఈ సంద ర్భంగా అటల్ బిహారీ వాజ్ పేయి సేవల ను కొనియాడుతూ వారి చిత్రపటానికి నివాళులర్పించారు.వాజ్ పేయి మహనీ యుడు అని పేర్కొన్నారు.నిత్య చైతన్య తేజో భాస్కరుడు అని కొనియాడారు.వారి ఆశయ సాధనకు కృషి చేయాలని కమ లం శ్రేణులకు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్ర మంలో సర్పంచ్ ధరావత్ నాగమణి, మండల నాయకులు రాయల రమణ,వెంకటేష్,చల్ల శ్రీరామ్, గోగుల నర్సిం హారావు,సురేష్ నాయక్,మల్లెంపా టి బసవయ్య,గోపి,పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



## తనికెళ్ళలో ఘనంగా వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలు.

**భారీ బైక్ ర్యాలీ.. వాజ్‌పేయికి ఘన నివాళులు.**

**దేశాభివృద్ధిలో అటల్ జీ కృషి చిరస్మరణీయం.**

**బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు.**

*కొణిజర్ల డిసెంబర్ 25 (ప్రభాత వార్త):*
మండల పరిధిలో తనికెళ్ళ గ్రామంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలను భారతీయ జనతా పార్టీ శ్రేణులు గురువారం అత్యంత ఘనంగా నిర్వహించాయి. మండల అధ్యక్షులు కవిడె మురళి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికిబిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వాజ్‌పేయి చిత్రపటానికి




పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నెల్లూరు కోటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వాజ్‌పేయి శతజయంతిని ఘనంగా నిర్వహించాలని తీసుకున్న నిర్ణయానికి ప్రధానమంత్రి మోదీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అటల్ బిహారీ వాజ్‌పేయి దేశానికి చేసిన సేవలను నేటి తరం తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. పార్లమెంట్‌లో ఒక్క సీటు కోసం విలువలను తాకట్టు పెట్టని వ్యక్తిత్వం వాజ్‌పేయిదని, ఆయన క్రమశిక్షణే నేడు బీజేపీని దేశంలోనే తిరుగులేని శక్తిగా మార్చిందని నాయకులు కొనియాడారు. ఆయన ప్రధానిగా ఉన్న సమయంలో చేపట్టిన రోడ్డు నిర్మాణాలు కేవలం వాహనాల కోసమే కాకుండా, దేశ ప్రజల హృదయాలను కలపడానికి దోహదపడ్డాయని వారు గుర్తు చేశారు. భారతీయ సంస్కృతిని, హిందూ ధర్మాన్ని కాపాడటంలో ఆయన చూపిన చొరవను కొనియాడుతూ, విదేశీ దాడుల నుండి మన సంప్రదాయాలను రక్షి ంచుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పిలుపునిచ్చారు. అనంతరం నెల్లూరి కోటేశ్వరరావు బైక్ ర్యాలీని ప్రారంభించగ గ్రామంలోని అన్ని వీధిలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహి ంచారు. దారిపొడున నినాదాలు చేస్తూ కార్యకర్తలు ర్యాలీని ఉత్సాహంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు బండారు నరేష్, ఉత్పత్తి మల్లికార్జున్, కవిడ రాంబాబు, యాస సత్యనారాయణ, పొట్లపల్లి నాగార్జున , రోంటే కృష్ణ, రోంటే మధు,పెద్దప్రోలు నాగేశ్వరావు, రోంటే ప్రసాద్, చెన్న ప్రసాద్, యాస రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లి బిజెపి సీనియర్ నాయకులకు ఘన సన్మానం

**సేవలను ప్రశంసించి జ్ఞాపికలు అందజేసిన బిజెపి రాష్ట్ర, జిల్లా నాయకులు**

*కామేపల్లి, డిసెంబర్ 25 (ప్రభాతవార్త):*
కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులను గురువారంఆ పార్టీ రాష్ట్ర,జిల్లా నాయకులు ఘనం గా సన్మానించారు.భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయ్ శత జయంతి సంద ర్భంగా ఖమ్మం నగరంలో నిర్వహించిన కార్యక్రమంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.జ్ఞాపికలను కూడా అంద జేశారు.పార్టీ బలోపేతానికి,ఎన్నికల్లో విజయసాధనకు, కేంద్ర ప్రభుత్వ పథకాల ను ప్రజల్లోకి వారు తీసుకు వెళ్లడాన్ని గుర్తించి సన్మానించి వారి సేవలను ప్రశంసించడం జరిగింది.సన్మానం పొంది న వారిలో బిజెపి రాష్ట్ర నాయకులు అమి రినేని వెంకటేశ్వర్లు,పోలూరి రామచంద్ర య్య, భాగం రంగారావు, గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు భూక్య శ్రీను నాయక్, మండల పార్టీ సీనియర్ నాయకులు కొమ్మినేని భద్రయ్య,మల్లెంపాటి బసవ య్య తదితరులున్నారు.






## కొమ్ముగూడెంలో క్రిస్మస్ వేడుకలు

*దమ్మపేట, డిసెంబర్ 25 (ప్రభాతవార్త):*
మండల పరిధిలోని కొమ్ముగూడెం,కొమ్ముగూడెం కాలనీ గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. దైవసేవకులు ఆహ్వానంమేరకు ఈ క్రిస్మస్ వెడుకల్లో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ



నాయకులు సోయం వీరభద్రం, కొమ్ముగూడెం సర్పంచ్ సోయం సత్యవతిలు పాల్గొన్నారు. ప్రార్ధనామందిరంలో ప్రత్యేక ప్రార్ధనలు అనంతరం కేక్ కట్టింగ్ చేశారు. ఈ సందర్భంగా సోయం వీరభద్రం మట్లాడుతూ క్రైస్తవ సోదర, సోదరి మణులకు యేసుప్రభు జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, దయ, శాంతి మార్గాలను చూపించిన క్రీస్తు బోధనలు విశ్వ మానవాళికి సదా ఆచరణీయమని అన్నారు. ప్రజల ఆశీర్వాదం తో కొమ్ముగూడెం గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా సోయం సత్యవతిని అఖండ విజయం కట్టబెట్టడం సంతోషదాయకమని గ్రామ అభివృద్ధి ప్రజారంజకంగా గ్రామ పరిపాలన చేయడనికి శక్తి సామర్థ్యాలు యేసుప్రభు ప్రసాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దైవసేవకులు సోయం రాజబాబు, ఉప సర్పంచ్ బుద్దుల శ్రీను, వార్డు సభ్యులు సోయం మేరి, సోయం సత్యనారాయణ, బుద్దుల కృష్ణ, జోనుబోయిన సుబ్బారావు, కీసరి మల్లికార్జునరావు పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## మల్లాయిగూడెంలో రహదారి గుంతలు పూడ్చివేత

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 25 (ప్రభాతవార్త):*





మండల పరిధిలోని మల్లాయిగూడెం గ్రామ పంచాయతీలో సర్పంచ్ సంగం వెంకటమ్మ దుర్గారావు ఆధ్వర్యంలో రోడ్లకు ఏర్పడిన గుంతలను గురువారం పూడ్చారు. పంచాయతీలో వర్షాలకు రోడ్లపై గుంతలు పడి రాకపోకలకు ప్రజలు ఇబ్బంది పడుతున్న క్రమంలో సర్పంచ్ గ్రావెల్ తోలించి గుంతలను పూడిపించారు. త్వరలో పంచాయతీ పరిధిలో అన్ని గ్రామాల్లో అవసరమైన మేరకు సిసి రోడ్లు వేయిస్తామని అప్పటివరకూ ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు రాకపోకలకు అంతరాయం ఏర్పడకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

## ఏజీ సీఎం చర్చిలో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు

### సర్వ మానవాళి కోసమే ఏసుక్రీస్తు జననంపాస్టర్ ఎం ఏలియా

*కారేపల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త*

సర్వ మానవాళి కోసం జన్మించిన ఏసుక్రీస్తు ప్రపంచానికి చెప్పిన వాక్యం సజీవమైనదని ప్రముఖ వ్యాకోపదేశకులు ఏజీ సీఎం వైస్ ప్రెసిడెంట్ ఎం ఏలియా అన్నారు. సింగరేణి మండలం మాదారం ఏజీ సీఎం చర్చిలో క్రిస్మస్ వేడుకలు గురువారం నిర్వాహకులు ఎం ఏలియా పర్యవేక్షణలో కేక్ కట్ చేసి క్రీస్తు జన్మదిన వేడుకలు నిర్వహించి నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్ను స్థానిక విలేకరులు ఆవిష్కరించారు ఈ సందర్భంగా పాస్టర్ ఎం ఏలియా





మాట్లాడుతూ నూతన సంవత్సరంలో జనులు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రభు యేసు ప్రవచనాలు నేటి మానవాళికి మార్గదర్శకులుగా నిలుస్తున్నాయన్నారు. ప్రేమ దయ కరుణతోప్రతి ఒక్కరూ తమ జీవితాన్ని సార్ధకం చేసుకోవాలని కోరారు.. దేవుడు పై ప్రేమ నమ్మకం కలిగి ఉండాలని, దేవుని వాక్యం సజీవమైనదని, దేవుని మాటలే బైబిల్ లో రాసిన వచనాల వలే ప్రజలకు చేరుతాయి అన్నారు. ప్రజల మాటల్లో ఆదరణ ఉండదని దేవుని మాటలు వినడం వలన అది మన మనసు లోతుల్లోకి వెళ్లి పరిశీలనా, పరిశోధన చేసి సత్య శీలున్ని వేస్తుందన్నారు. మంచి మాటలువినకుండా దుష్టుడు నిరంతరం అడ్డుపడుతూనే ఉంటాడని ఏసుక్రీస్తు నమ్ముకున్న వారు ఆ దుష్టుడికి సైతం లొంగకుండా సద్గుణాలు కలిగి ఉంటారన్నారు. ఏసుక్రీస్తు జన్మ కేవలం ఒక్క అంశానికి సంబంధించింది కాదని, యావత్ విశ్వానికి ఏసుక్రీస్తు జననం వండుగలా ఉంటుందన్నారు. ఈ విశ్వాన్ని రక్షి ంచేందుకు రక్షకుడిగా ఏసుక్రీస్తు జన్మించాడన్నారు. ప్రజలందరూ ఏసుక్రీస్తు పట్ల నమ్మకంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు ఈసాల సత్యపాల్ జాన్ వెలస్లి ఏ సైమన్ బి సైమన్ ఐజాక్ జమ్మి కొత్త తండా గ్రామ సర్పంచ్ ధారావత్ మంగీలాల్ టి రాంబాబు లక్ష్మీ మ్నారాయణ చారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభు ఏసు ప్రార్ధనా మందిరంలో క్రిస్మస్ వేడుక

*కారేపల్లి డిసెంబర్ 25 ప్రభాతవార్త*

సింగరేణి మండలం మాదారం గ్రామంలో గల ప్రభు యేసు ప్రార్ధన మందిరం నందు పురుషోత్తం చౌదరి ఆధ్వర్యంలో గురువారం క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనేకమైన భక్తజనం చుట్టుపక్క ప్రాంతాలు వారందరూ వచ్చి దేవుని మహిమ పరిచారు. మొక్కే ప్రసంగీకులు జాన్ చంద్రకాంత్ వరంగల్ రాజపుతు అరుణ దేవుని వాక్యమును బోధించారు అనేకమైన ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని క్రిస్టమస్ అంటే ఈ పండగలో ఒక ప్రత్యేక ఉన్నది అనేకులకు పేదలకు దిక్కులేని వారికి మన సహాయము మన వంతు ఇచ్చినప్పుడే నిజమైన క్రిస్టమస్ అని అన్నారు. క్రిస్టమస్ ఏదో పండగ సంవత్సరానికి వచ్చిందని చేసుకోవడం కాదు మనకు ప్రతి ఆదివారం పండగే ముఖ్యంగా భక్తి అనేది భయము తో కలిగి ఉండాలి అన్నారు. దేవుడు ఉన్నాడు చూస్తున్నాడు కనుక మనుషులకి భయపడకపోయినా దేవునికి భయపడాలి అనేకులను మనము గౌరవించాలి అందరి కొరకు ప్రార్ధనలు చేయాలి జాన్ చంద్రకాంత్ బోధించారు ఈ కార్యక్రమంలో మాదార సర్పంచి ఉమా నరేష్ మాజీ ఎంపీటీసీ భాగం రూప నాగేశ్వరరావు సైదయ్య లక్ష్మీ మ్నారాయణ పాపిని నాగేశ్వరరావు కిలారి అప్పారావు సంగయ్య పన్నీరు కోటయ్య కిట్టు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## ఏన్కూరు మండలంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు.

### దీప కాంతుల వెలుగులో ప్రార్థన మందిరాలు..

*ఏన్కూరు, డిసెంబర్ 25, ప్రభాత వార్త :*

ఏసుక్రీస్తు జన్మదిన స్మరించుకుంటూ ఏనుకూరు మండలంలోని పలు చర్చిల లో క్రైస్తవ సోదరులంతా క్రిస్మస్ వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని క్రిస్మస్ పండుగ సంబరాలతో కొత్త వెలుగులు సంతరించుకుంది.ప్రధాన చర్చిలన్ని రంగు రంగుల విద్యుత్తు దీపాలు..నక్షత్రాల అలంకరణలతో అందంగా అలంకరించారు. చర్చి ప్రధాన ద్వారాలను విద్యుత్ కాంతులతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.చర్చిల ప్రాం గణాలు విద్యుత్ దీపాలతో మెరిసిపోతూ భక్తులను ఆకట్టుకున్నాయి.వీధు లు అంతా క్రిస్మస్ సందడితో




కళకళలాడిన్నాయి.బుధవారం అర్ధరాత్రి నుంచే క్రిస్మస్ సంబరాలు ప్రారంభమయ్యాయి..గురువారం ఉదయం..నుంచి రాత్రి వరకు చర్చిలలో భక్తిశ్రద్ధలతో క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలతో నూతన ఉత్సాహంతో క్రిస్మస్ కీర్తనలు..ప్రార్థనలు..ఆలపిస్తూ ఆరాధనలు చేశారు.ఉ దయం మొదట ఆరాధన ముగిసిన వెంటనే చర్చి ప్రాంగణానికి శుభ్రపరిచి.. రెండో ఆరాధన చేశారు.చర్చిల లోపల కూడా ప్రత్యేక అలంకరణలు చేపట్టా రు.ఏసుక్రీస్తు జన్మ ఘటాన్ని ప్రతి బింబించేలా ప్రత్యేక ఏర్పాటు చేశారు.మం డల పరిధిలోని తిమ్మారావుపేట..శ్రీరామగిరి..కాలనీ నాచారం..రేపల్లెవాడ..జ న్నారం..తూతక్క లింగన్నపేట..ఏనుకూరు తదితర గ్రామాలలో క్రైస్తవ సోద రుల సందడి ఎక్కువగా కనిపించింది.ఏసుక్రీస్తు జన్మించిన ఘడియలలో తెల్ల వారుజాము నుంచే వివిధ చర్చలలో ఫాదర్లు..పాస్టర్లు క్రైస్తవులకు శుభ సం దేశం అందించారు.అన్ని చర్చిలలో క్రిస్మస్ సందర్భంగా కేక్ కట్ చేశారు.ఏసు క్రీస్తు జన్మదిన శుభాకాంక్షలు..ప్రతి ఒక్కరూ హ్యాపీ క్రిస్మస్..మేరీక్రిస్మస్ అంటూ కరచారం చే సుకుంటూ..క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.క్రైస్తవ సోద రులు..ఏసుక్రీ స్తును ప్రార్థించారు.అదే విధంగా క్రిస్మస్ యొక్క గీతాలను ఆల పించారు.పశువులపాక..మేరీమాత..బాలయేసు..దేవదూతల వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి.అనంతరం ఫాదర్లు ఏసుక్రీస్తు యొక్క గొప్ప త నాన్ని క్రైస్తవ సోదరులకు వివరించారు.ఏసుక్రీస్తు రాకడ గురించి తెలియజే ప్పేది క్రిస్మస్ పండగ అని అన్నారు.ఏసుప్రభు దైవదూతగా మానవ రూపంలో ఈ లోకానికి వచ్చారని..ఏసుప్రభువులోని దయ..క్షమ గుణం..జాలి..ప్రతి ఒ క్కరు ఇతరుల పట్ల కనబరచాలని ఆకాంక్షి ంచారు.ఏసుక్రీస్తు బోధనలు..ప్రపం చ శాంతికి దోహద పడ్డాయని..ఏసుక్రీస్తు మార్గం అందరూ అనుసరించాల్సిన మార్గం అని వారు పేర్కొన్నారు.కరుణామయుడు ఏసుక్రీస్తు బోధించిన మార్గ మే..ఆచరణీయమని వారు పేర్కొన్నారు..చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వ హించమే కాకుండా పేదలకు అన్నదానం చేసి..దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆయన చర్చిల ఫాదర్లు..పాస్టర్లు..చర్చి పెద్దలు..క్రైస్తవ సోద రులు..పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నత్తల మందు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన తాటిపూడి సర్పంచ్ జవ్వాజి అశ్విని నాగరాజు

*వైరా రూరల్ డిసెంబరు25 ప్రభాతవార్త*

వైరా మండలం తాటిపూడి గ్రామంలో గురువారం తాటిపూడి సర్పంచ్ జవ్వాజి అశ్విని నాగరాజు గొర్రెలు మేకల కు నత్తలమందు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జవ్వాజి అశ్విని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పశువుల పెంపకానికి చేయూతనందిస్తుందని గొర్రెలు మేకలు రోగాల నివారణ నుండి తట్టుకునేందుకు నత్తలమందు వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది సంధ్యారాణి ,సురేష్, రాము, రవీందర్, సుబ్బారావు ,కిషోర్, శేషగిరి , జవ్వాజి వెంకటేశ్వరరావు, బండి కోటయ్య ,కాంగ్రెస్ యువ నాయకుడు జావ్వాజి నాగరాజు, జవ్వాజి రోశయ్య ,పాపిగంటి వెంకటేశ్వర్లు, వినోద్ తదితరులు పాల్గొన్నారు






## రేచర్ల బజార్లో ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ

*వైరా టౌన్ డిసెంబర్ 25 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీ పరిధిలో గల రేచర్ల బజార్ నందు రేచర్ల వెంకటేష్



శ్రీకాంత్ స్వామి ఇంటి వద్ద బుధవారం రాత్రి అయ్యప్ప స్వామి పడిపూజను మరియు హనుమాన్ చాలీసాను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు, మాల ధరించిన అయ్యప్పలు భారీ సంఖ్యలో పాల్గొనటం జరిగింది. పూజ అనంతరం రేచర్ల బ్రదర్స్ అండ్ యూత్ ఆధ్వర్యంలో వచ్చిన భక్తులకు అల్పాహారం అందించారు.

## డివైయఫ్ఐ అధ్వర్యంలో ముగ్గులుపోటీలు

*వైరా రూరల్ డిసెంబర్ 25 ప్రభాతవా*

వైరా మండలం వల్లాపురం గ్రామంలో డివై ఎఫ్ ఐ ఆధ్వర్యంలో సి ఎస్ ఐ చర్చి దగ్గర క్రిస్టమస్ పండుగ సందర్భంగా ముగ్గులు పోటీలుకుర్చీఆటలు




నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు గారు సిపిఎం మండల కమిటీ సభ్యులు బాజోజు రమణ సిపిఎం సీనియర్ నాయకులు వనమచిన్న సత్యనారాయణ గారు షేక్ మజీద్ బి షేక్ రెహనాభి గోర్రెముచ్చు నవీన్ గొర్రె ముచ్చు జయరాజు బొల్లం రామయ్య గోర్రెముచ్చు జైపాల్ గోర్రెముచ్చు నాగరాజు గుజ్జర్లపూడి ప్రభాకర్ గోరుముచ్చు జైపాల్ గోర్రెముచ్చు నాగరాజు గొర్రె ముచ్చులాజర్ గొర్రె ముచ్చు శ్రీను బండి కోళ్ల జగదీష్ చింతమాల ఉత్తమ కుమార్ గోర్రెముచ్చు సాయి తదితరులు పాల్గొన్నారు

## కామేపల్లి లో పారిశుద్ధ్య పనులు

### గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడమే ధ్యేయం సర్పంచ్

### అజ్మీర బుల్లి హరినాయక్

*కామేపల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త:*

మండల కేంద్రమైన కామేపల్లి లో సర్పంచ్అజ్మీర బుల్లి హరి నాయక్ ఆధ్వర్యంలో గురువారం పారిశుద్ధ్య పనులను నిర్వ హించారు.జెసిబి ని వినియోగించి రహ దారులకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్క లు,చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రపరిచా రు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడు తూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా పారిశుధ్య పనులను చేపట్టడం జరిగిందన్నారు.పదవి అంటే అధికారం కాదు.. బాధ్యత అని అన్నారు.కేవలం మాటలకే పరిమితం కాకుండా,స్వయం గా క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య పనుల్లో పాల్గొ నడం జరిగిందని వారు వివరించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది అజ్మీర రమేష్,కన్నెబోయిన హనుమంత రావు, శీలపాక శేషయ్య, భక్తియా, నవీన్, పెరుగు శ్రీను తదితరులు పాల్గొన్నా రు.

## మాజీ ప్రధాని వాజ్పేయి జన్మదిన వేడుకలు..

**సత్తుపల్లి డిసెంబర్ 25 ప్రభాతవార్త :**



భారతదేశ మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారి వాజ్పేయి జన్మదిన వేడుకలు బిజెపి పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని గంగారం గ్రామంలో బూత్ అధ్యక్షులు వందనపు భాస్కరరావు ఆధ్వర్యంలో పార్టీ మండల అధ్యక్షుడు సాలి శివకృష్ణ హాజరై స్వర్గీయ వాజ్పేయి చిత్రపటానికి పూలమాలలు వేసిఘనంగానివాళులర్పించారు. పట్టణంలోని పదో వార్డులో పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పాలకొల్లు శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు బానోతు విజయ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆచంటనాగస్వామిఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



భారత ప్రధానిగా వాజ్పేయి రాజకీయాల్లో నైతిక విలువలు ప్రజాస్వామ్య సంప్రదాయాలు, పాటిస్తూ విపక్షాలను కూడా గౌరవించిన నేతగా వాజ్పేయి గుర్తింపు పొందారని వారన్నారు. దేశ ఐక్యత ,అభివృద్ధి గౌరవం, కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానేత ఆయన సేవలు భారత చరిత్రలో స్థిర స్థాయిగా నిలిచిపోతాయని వారు కొని ఆడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సుదర్శన మిత్రా, జిల్లా కార్యదర్శి పాలనాగ సురేందర్ రెడ్డి ,మండల ఉపాధ్యక్షులు సుభాని, చీకటి వసంతరావు, మెరుగు శేషగిరిరావు, ఆచంట సుబ్రహ్మణ్యం మండ శివ యాదవ్, నాగసాని ప్రసాదు, పొన్నగంటి జోగారావు,గోపిక, సందీప్ ,పాలకొల్లు రోజా రాణి, తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.




## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు.....

**సత్తుపల్లి డిసెంబర్ 25 ప్రభాతవార్త:**




లోక రక్షకుడు ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా పట్టణంలోని మారుమూల గ్రామాల్లోని ప్రార్థన మందిరాలు రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి గురువారం తెల్లవారుజాము నుంచి ప్రార్ధన మందిరాల్లో క్రీస్తు సంఘ సభ్యులుసోదరి సోదరిమణులతో పెద్ద ఎత్తున హాజరైప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. క్రిస్మస్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్లు క్రిస్టియన్ సోదరీ సోదరీమణులకు క్రిస్మస్ వేడుకలు శుభాకాంక్షలు తెలియజేసి పలు చర్చిలలో హాజరై క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసి పండగ వాతావరణం లో వారితో గడిపారు. ఏసుక్రీస్తు అందరిని చల్లగా చూడాలని ఎమ్మెల్యే దంపతులు ప్రార్థించారు. పలు ప్రార్ధన మందిరాల్లోని క్రిస్టియన్ సోదరి సోదరిమణులకు ప్రభుత్వం ద్వారా వచ్చిన స్వీట్ ప్యాకెట్స్ లను అయ చర్చి ఫాదర్స్ ద్వారా పంపిణీ చేశారు. పట్టణంలోని లక్ష్మీప్రసన్న ఫంక్షన్ హాల్ వద్ద ఉన్న ప్రార్ధన మందిరం, వెంగళరావు నగర్ లోని ప్రార్ధన మందిరం తదితర మందిరాల్లో ఎమ్మెల్యే దంపతులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, చల్లగుండ్ల నరసింహారావు, గాది చెన్నారావు,కమల్ పాషా, పింగళి శామ్యూల్, దోమ దీపక్, తదితరులతోపాటు పలు ప్రార్ధన మందిరాల ఫాదర్స్, క్రిస్టియన్ సోదరి సోదరిమణులు హాజరయ్యారు.



# అక్రెడిటేషన్స్ కొత్త జీ.ఓను సవరించాలి

### 27న జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ముందు ఆందోళన

**కోరుట్ల, ప్రభాతవార్త :**



రెండేళ్ల తర్వాత తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టులకు నూతన అక్రెడిటేషన్స్ జారీ చేయడం కోసం ప్రభుత్వం తీసుకువచ్చిన జీ.ఓ నెంబర్ 252 లోపభూయిష్టంగా ఉందని టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుల రాంగోపాల్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు శికారి రామకృష్ణ, టెంజు జిల్లా అధ్యక్షులు దొమ్మాటి అంజు గౌడ్ అన్నారు. కోరుట్లలో గురువారం వారు మీడియా సమావేశం మాట్లాడుతూ జర్నలిస్టుల కనీస హక్కు, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా, జర్నలిస్టుల మధ్య విభేదాలు తెచ్చే విధంగా కొత్త జీ.ఓ ఉందన్నారు. తెలంగాణ కోసమేతెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో పని చేసి నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ అందరి జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు ఇప్పుకునేందుకు అప్పటి మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ భారత దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 23 వేల మంది జర్నలిస్టులకు అక్రెడిటేషన్స్ కార్డ్స్ లు సాధించారన్నారు. డెస్క్ జర్నలిస్టులను గుర్తించి అందరికీ కార్డులివ్వగా 40 ఏళ్ల నుంచి జర్నలిస్టుల సంక్షేమం కోసం పని చేస్తున్నామని ప్రగల్భాలు పలుకుతూ రెండు రాష్ట్రాల్లో ఉండే ఒక సంఘం వ్యతిరేకించిందని, నేడు వాళ్ళ యూనియన్ కు చెందిన జాతీయ నాయకుడే మీడియా అకాడమీ చైర్మన్ ఉండటంతో ఇప్పుడు డెస్క్ జర్నలిస్టులను వేరు చేసి వాళ్ళ పంతాన్ని నెగ్గించుకున్నారని అన్నారు. మీడియా అక్రిడిటేషన్ కార్డు, మీడియా కార్డు పేరిట రెండు కార్డులు తెచ్చి గందరగోళం సృష్టించారని, ఏ కార్డు వల్ల ఏ ప్రయోజనం జరుగుతుందో జీవోలో విశదీకరించలేదని, జర్నలిస్టులనే వాళ్లకు అందరికీ ఒకే రకమైన ప్రయోజనాలు ఉండాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పడి సీఎం గా కేసీఆర్ తీసుకొచ్చిన జీ.ఓ 239 ప్రకారం నాటి చైర్మన్ అల్లం నారాయణ కేబుల్ ఛానెల్ లకు రాష్ట్ర స్థాయిలో 12, జిల్లా స్థాయిలో నాలుగు అక్రెడిటేషన్స్ ఇవ్వగా ప్రస్తుత చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కేబుల్ ఛానల్ పై కక్ష కట్టినట్లు రాష్ట్ర స్థాయిలో ఒక్క కార్డు ఇవ్వకుండా జీవో తేవడం వెనుక మర్మం ఏమిటో అర్థం కావటం లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, సమాచార శాఖ మంత్రికి ప్రస్తుతం మీడియా అకాడమీ తో పాటు, ఆయన కొనసాగుతున్న సంఘం వారు తప్పుడు సమాచారం ఇవ్వడం ఇలాంటి జీవో వచ్చి ఉంటుంద ని తాము భావిస్తున్నామని, తెలంగాణ రాష్ట్రంలోని మెజార్టీ జర్నలిస్టులు వ్యతిరేకించే ఈ జీవో ను పునః పరిశీలించి అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ లు అందేలా జీఓ సవరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కొత్తగా తెచ్చిన జీ.ఓ 252 ను సవరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 27న జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయాల ముందు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల ఆధ్వర్యం లో ధర్నా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

**కోరుట్ల, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణ 21 వ వార్డులో సయ్యద్ ఖదీర్ హజ్గిరి లు ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఇట్టి ఇంటిని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, ఇంటి యజమాని సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా నెరవేరని పేద మధ్యతరగతి ప్రజల కల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇల్లు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరిగిందని, ప్రొసీడింగ్ పత్రాలను తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని సూచించారు. ఇంటి నిర్మాణం ఏ విధంగా జరుగుతే ఆ విధంగా ఆ ఇంటి యజమాని ఖాతాలో డబ్బులు జమవుతాయని కావున ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని సూచించారు.

## అటల్ బిహారీ వాజపేయి 101వ జయంతి వేడుకలు

**కథలాపూర్ ప్రభాతవార్త**



కథలాపూర్ మండల కేంద్రం లోగురువారం మండల బీజేపీ ఆధ్వర్యంలో బీజేపీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజపేయి 101వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ. వాజపేయి జనసంఘ్ కార్యకర్తగా, స్వయంసేవకునిగా,ఉత్తమ పార్లమెంటే రియన్ గా, ప్రధానిగా దేశానికి, బీజేపీ కి చేసిన సేవలను కొనియాడారు. 1942లో భారత స్వాతంత్రోద్యమంలో పాల్గొని జైలుకెళ్లారన్నారు.ఆనాడు నెహ్రూ పార్లమెంటులో వాజపేయి వాగ్ధాటిని చూసి ముగ్దుడై భావి భారత ప్రధాని అవుతాడని జోస్యం చెప్పారన్నారు. 1980లో అద్వానీతో కలిసి క్రమశిక్షణ గల సిద్ధాంతాలతో భారతీయ జనతా పార్టీని స్థాపించారన్నారు. ప్రధానిగా దేశీయ ఆర్థిక,రక్షణ రంగాల్లో మౌలిక సంస్కరణలు చేపట్టారని, అందుకే ఆయన జన్మదినం సందర్భంగా సుపరిపాలన దినోత్సవంగా జరుపుతున్నారన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని ఆయన ఆశయాలను యువత,నాయకులు ముందుకు తీసుకెళ్లాలని కోరారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**జూలూరుపాడు ప్రభాతవార్త, డిసెంబర్ 25:** మండల వ్యాప్తంగా క్రిస్మస్ పండుగ వేడుకలను క్రైస్తవ సోదరులు గురువారం ఘనంగా జరుపుకున్నారు. రెండు రోజుల ముందు నుంచే క్రిస్మస్ పండుగ కోసం మండల కేంద్రంలోని ఆర్ సిఎం, సిఎస్ ఐ చర్చిలతోపాటు గ్రామాల్లో ఉన్న పలు ప్రార్థనా మందిరాలను సుందరంగా తీర్చిదిద్దారు. పలు చర్చిలను విద్యుద్దీకరణతో అలంకరించారు. ప్రపంచ శాంతి దూత ఏసు ప్రభువును ప్రార్థిస్తూ ఆలయాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పలు ఆలయాల్లో ఆయా గ్రామాల పరిధిలో ఉన్న ప్రజా ప్రతినిధులు క్రిస్మస్ కేకులను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఏసుప్రభువు చూపిన శాంతి మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని ఫాదర్లు, పాస్టర్లు బోధనలు చేశారు. పల్లెలన్నీ క్రిస్మస్ పండుగ వాతావరణంతో భక్తి పారావశ్యం అయ్యాయి.



# అటల్ బిహారీ వాజ్ పాయ్ ఆశయాలు నేటితరానికి ఎంతో స్ఫూర్తిదాయకం

### బిజెపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ వెల్లడి

*నేలకొండపల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త:*

మాజీ ప్రధానమంత్రి అటల్ బీహారీ వాజ్ పాయ్ ఆశయాలు నేటితరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి నందు మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో దేశ మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పాయ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిచారు. పలువురు బిజెపి సీనియర్ నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా



పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ అధికారం చేతిలో ఉన్నప్పటికి కూడా వినయం విడువని మహోన్నత వ్యక్తిత్వం గల మహానేత అటల్ బిహారీ వాజ్ పాయ్ అని ఆయన కొనియాడారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికి దేశం సంక్షేమంకోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. రాజకీయ మాటలతో కాదు ప్రజల నమ్మకం కోసం, వారి బాగు కోసం నడవాలనీ చెప్పేవారని ఆయన అన్నారు. దేశ ప్రధానిగా గ్రామ, గ్రామాలలో అభివృద్ధితో పాటు దేశంలో గొప్ప సాంకేతిక విప్లవంను తీసుకువచ్చిన గొప్ప నేతగా ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరవు, మండల ఉపాధ్యక్షులు పురాణం దివాకర్, కొండా హర్షవర్ధన్, మండల సీనియర్ నాయకుడు గెల్లా చక్రపాణి, మండల బిజెపి నాయకులు కందరబోయిన గోపి, ఎలిగేటి గిరి, దేశబోయిన వేణుబాబు, జోగుపర్తి నారాయణ, బ్రమ్మారపు ఉదయ్, రాజపుత్ర సాయి, బొమ్మవరపు నాగరాజు, జల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన సర్పంచ్

*నేలకొండపల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త:*

ఇటీవల ముజ్జుగూడెం గ్రామంలో మృతి చెందిరేగళ్ళ తులశమ్మ దశదిన కర్మ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా మృతురాలు రేగళ్ల తులశమ్మ చిత్రపటం వద్ద సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి పూలుజల్లి ఘనంగా నివాళులు అర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు ఆమె తన ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు లింగం యులమంద, బిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు మాదాసు ఆదాం, పాల్గొన్నారు.



# పెండింగ్ రేషన్ కార్డులను వెంటనే అందించాలి

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కివినతి పత్రం అందజేసిన మోటాపురం సోసైటీ మాజీ డైరెక్టర్ రావెళ్ళ కృష్ణారావు

*నేలకొండపల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త:*

పెండింగ్ లో ఉన్న రేషన్ కార్డులను వెంటనే అందించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని మోటాపురం సోసైటీ



మాజీ డైరెక్టర్ రావెళ్ల కృష్ణారావుకోరారు. గురువారంకోదాడ లో జరిగిన ఒక కార్యక్రమంలో రావెళ్ళ కృష్ణారావు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కలిసి వివిధ సమస్యల పై వినతి పత్రం అందించారు. కొంత మందికి రేషన్ కార్డులు మంజూరైనప్పటికీ రేషన్ ఇవ్వటం లేదని ఫిర్యాదు చేశారు. గ్రామాలలో కార్డులకు ఈకేవైసీ లేకపోవటం వలన కార్డుదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అధికారులే ఈకేవైసీ ని చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అదే విధంగా, బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు కూడ అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సుపరిపాలన దురంధరుడు మాజీ ప్రధాని వాజ్ పేయి

### ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల వెంకట్ నారాయణ

*కామేపల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త:*

మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయిసుపరిపాలన దురంధరుడని ఓబీసీ మో ర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల వెంక ట్ నారాయణ,గిరిజన మోర్చా రాష్ట్ర నా యకులు భూక్య శ్రీను నాయక్ అన్నారు.వాజ్ పేయి జయంతిని జాతీయ సుప రిపాలన దినోత్సవంగా కామేపల్లి మండ లం ముచ్చర్ల,జాస్తిపల్లి గ్రామాల్లో గురువా రం ఘనంగా నిర్వహించారు.ఈ సంద ర్భంగా అటల్ బిహారీ వాజ్ పేయి సేవల ను కొనియాడుతూ వారి చిత్రపటానికి నివాళులర్పించారు.వాజ్ పేయి మహనీ యుడు అని పేర్కొన్నారు.నిత్య చైతన్య తేజో భాస్కరుడు అని కొనియాడారు.వారి ఆశయ సాధనకు కృషి చేయాలని కమ లం శ్రేణులకు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్ర మంలో సర్పంచ్ ధరావత్ నాగమణి, మండల నాయకులు రాయల రమణ,వెంకటేష్,చల్ల శ్రీరామ్, గోగుల నర్సి ంహారావు,సురేష్ నాయక్,మల్లెంపా టి బసవయ్య,గోపి,పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

*నేలకొండపల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలం లోని పలు చర్చిలలో తెల్లవారు జాము నుంచే ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. కోనాయిగూడెం గ్రామంలోని దేవిద్రాజ్ చర్చి లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ పెంటమళ్ల పుల్లమ్మ, వార్డు సభ్యులు చెరుకుపల్లి వెంకటమ్మలు కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాష్టర్ వడ్లమూడి వెంకటేశ్వర్లు, మాజీ ఉప సర్పంచ్ వడ్లమూడి నర్సయ్య, చెరుకుపల్లి రాజేష్, చెరుకుల్లి ఉపేందర్, కస్తాల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు. అలాగే, బైరవునిపల్లి, మంగాపురంతండా, నేలకొండపల్లి, సుర్దేపల్లి, రాజేశ్వరపురం తదితర గ్రామాలలోని చర్చిలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.






# క్రిస్టియన్ మహిళలకు చీరల పంపిణీ...

### ఎన్నికల మేనిఫెస్టో మాట నిలబెట్టుకున్న సర్పంచ్ హీరాలాల్....

### ముఖ్యఅతిదులు గా పాల్గొన్న సీఐ సాగర్, ఎస్సై గోపి....

*కారేపల్లి.డిసెంబర్25 ప్రభాతవార్త*

సింగరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ లో క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రిస్టియన్ మహిళలకు రాందాస్అన్న చీరల కానుక పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ కార్యాలయం నందు గ్రామ సర్పంచ్ భానోత్ హిరాలాల్ అధ్యక్షతన క్రిస్టియన్ మహిళలకు క్రిస్మస్ పండుగ సందర్భంగా చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా



కారేపల్లి సిఐ నూనావత్ సాగర్ , ఎస్సై బైరు గోపీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రముఖులు మాట్లాడుతూ గ్రామ ప్రజలను క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ క్రిస్మస్ పండుగ యొక్క విశిష్టతను తెలియజేశారు. గ్రామ సర్పంచ్ హిరాలాల్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో క్రిస్టియన్ మహిళలకు చీరల పంపిణీ చేస్తానని మాట ఇచ్చానని ఇచ్చిన మాట ప్రకారం హామీని నెరవేర్చానని అలాగే నేను మాటల మనిషి కాదని చేతల మనిషిని భవిష్యత్తులో ఇచ్చిన వాగ్దానాలన్నింటినీ నెరవేరుస్తానని గ్రామ అభివృద్ధికి నా సహాయ సహకారాలను అందించేందుకు అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. అలాగే గ్రామ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమ అనంతరం పాస్టర్ చే ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాలను నిర్వహించి లబ్ధిదారులకు చీరల పంపిణీ మరియుక్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుగులోత్ బిక్కులాల్, వార్డు మెంబర్లు , గ్రామపంచాయతీ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోత్ భీముడు, మాజీ ఎంపీటీసీ బానోత్ రాంచందర్, గుగులోత్ భగవాన్దాస్ , భుక్య సక్రియ , గూగులోత్ బాబు,ధర్మ, రాంబాబు, గుగులోత్ నాగవేణి,మోతిలాల్, నాగేష్, దిలీప్, జరపల సందీప్, తదితరులు పాల్గొన్నారు.అతిథులను సన్మానించిన సర్పంచ్ దంపతులు....చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కారేపల్లి సిఐ నూనావత్ సాగర్, ఎస్సై బైరు గోపీ లను సర్పంచ్ బానోత్ హీరాలాల్ దంపతులు శాలువాలతో సన్మానించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

# సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

### వైరా ఎమ్మెల్యే ను కలిసిన మాద్నార సర్పంచ్ నేతలు

*కారేపల్లి డిసెంబర్ 25 ప్రభాతవార్త*

గ్రామపంచాయతీలో పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కు మాదారం గ్రామ సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ మాజీ ఎంపీటీసీ భాగమ రూప నాగేశ్వరరావు పలువురు నేతలు విన్నవించారు. ఈ సందర్భంగా నూతనంగా సర్పంచిగా ఎన్నికైన అజ్మీర ఉమారాణిని వైరా ఎమ్మెల్యే మాదారం కాంగ్రెస్ నేతలు గ్రామ పెద్దలతో కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంచాయతీ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.గ్రామ పలు సమస్యలపై పలు కీలక అంశాలపై నేతలతో సుదీర్ఘమంతనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోకొల్లు వీరయ్య గుర్రం కిట్టు కిలారి అప్పారావు కాసాని లక్ష్మీ ్మనారాయణ మంకిని చిన్న శ్రీ దయ పెద్ద సైదా యా కుర్ర శీను తుమ్మజురామూర్తి పాపినేని నాగేశ్వరరావు బానోత్ పాపా భానోత్ గోవిందు కోటేశ్వరరావు బర్మావత వీరు గూగులోతు కృష్ణ బానోతు లాలు పాయ మునిందర్ అజ్మీర్ రజిని అజ్మీర శారద పోతన పోయిన మధు పాల్గొన్నారు



# యువతకు జాబ్ గ్యారెంటీతో ఉచిత స్కిల్ ట్రైనింగ్

## కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం, డిసెంబర్ 25 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఎల్ఎస్సి (లాజిస్టిక్స్ స్కిల్ కౌన్సిల్), రెడింగ్టన్ ఫౌండేషన్ (సిఓఎల్టీఈ) సహకారంతో జాబ్ గ్యారెంటీతో కూడిన ఉచిత స్కిల్ ట్రైనింగ్ కార్యక్రమం అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా లాజిస్టిక్స్ రంగానికి చెందిన వివిధ విభాగాల్లో నైపుణ్య శిక్షణ అందించి, శిక్షణ పూర్తైన అనంతరం 100 శాతం ప్లేస్‌మెంట్‌తో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఎంపిక



డ్రైవ్‌లో 29 మంది అభ్యర్థులను ఎంపిక చేయగా, మొత్తం 51 మంది యువతి, యువకులు శిక్షణకు హాజరయ్యారని తెలిపారు. మరింత మందికి అవకాశం కల్పించేందుకు డిసెంబర్ 27వ తేదీ ఉదయం 10.30 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మరో ప్రత్యేక ఎంపిక డ్రైవ్ నిర్వహించి అదనంగా 50 మంది యువతను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణలో వేర్‌హౌస్ స్టోర్ కీపర్, సప్లై చైన్ అసోసియేట్, ఎక్స్‌పోర్ట్-ఇంపోర్ట్ ఎగ్జిక్యూటివ్ వంటి కోర్సులు ఉండగా, 10వ తరగతి నుంచి గ్రాడ్యుయేషన్ అర్హత కలిగి 18 నుంచి 27 సంవత్సరాల వయస్సు ఉన్న యువతి, యువకులు అర్హులని తెలిపారు. శిక్షణ అనంతరం నెలకు 13,000 నుంచి 18,000 వరకు జీతంతో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ పూర్తిగా ఉచితమై స్కిల్ ఇండియా సర్టిఫికేషన్ కలిగి ఉండటంతో పాటు భోజనం, వసతి సౌకర్యాలు కూడా ఉంటాయని, జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

# ఖమ్మంలో ఉత్సాహంగా 2కే రన్

**ఖమ్మం డిసెంబర్ 25, ప్రభాతవార్త**

భారత రాజకీయ యవనికపై చెరగని ముద్ర వేసిన ధ్రువతార, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి 100వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం ఖమ్మం లో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని నగరంలో బిజెపి శ్రేణులు భారీ 2కే రన్ ర్యాలీని నిర్వహించారు. దేశం గర్వించదగ్గ గొప్ప నాయకుడి ఆశయాలను స్మరిస్తూ, యువతలో స్ఫూర్తిని నింపే లక్ష్యంతో సాగిన ఈ కార్యక్రమం నగరవాసులను విశేషంగా ఆకట్టుకుంది. అటల్ బీహార్ వాజ్పేయి శతజ ఉత్సవ సమితి అధ్యక్షులు దిద్దుకూరు వెంకటేశ్వరరావు , ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి నేతృత్వంలో ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియం వేదికగా ప్రారంభమైన ఈ 2కే రన్ ర్యాలీ ఒక పండుగ వాతావరణాన్ని తలపించింది. ఉదయాన్నే స్టేడియం వద్దకు చేరుకున్న వందలాది మంది యువకులు, విద్యార్థులు, రాజకీయ నేతలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో ఆ ప్రాంతం కోలాహలంగా మారింది. వాజపేయి చిత్రపటాలతో, జాతీయ జెండాలతో అలంకరించిన ఈ ర్యాలీని ప్రముఖులు జెండా ఊపి ప్రారంభించారు. సర్దార్



పటేల్ స్టేడియం నుంచి ప్రారంభమైన ఈ రన్ నగరంలోని ప్రధాన వీధుల గుండా సాగుతూ జిల్లా పరిషత్ సెంటర్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు, నల్గొండ జిల్లా ఇన్చార్జి మాజీ అధ్యక్షులు ఉదయ ప్రతాప్ తదితరులు వాజ్పేయి సేవలను గుర్తు చేశారు. అటల్ బిహారీ వాజపేయి కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదని, ఆయన ఒక గొప్ప కవి, దార్శనికుడు, దేశ భక్తుడని కొనియాడారు. ఆయన ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో దేశం అణుశక్తి రంగంలో, రవాణా రంగంలో సాధించిన ప్రగతి అద్భుతమని వారు గుర్తుచేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలను అనుసంధానించేలా ఆయన చేపట్టిన పథకాలు నేటికీ దేశాభివృద్ధికి వెన్నెముకగా నిలుస్తున్నాయని అభివర్ణించారు. ర్యాలీ సాగినంత పొడవునా "అటల్ జీ అమర్ రహే" అనే నినాదాలతో ఖమ్మం వీధులు మారుమోగాయి. యువత పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వాజపేయి చూపిన క్రమశిక్షణ, దేశభక్తి, నిబద్ధతను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని, అదే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అటల్ బీహార్ వాజ్పేయి రాష్ట్ర సమన్వయ కన్వీనర్ జి. విద్యాసాగర్, సుబ్బారావు, నంబూరు రామలింగేశ్వర రావు, కొత్త వెంకటేశ్వరావు, వీరెల్లి రాజేష్, సరస్వతి, రజినీ రెడ్డి, అనిత, అల్లిక అంజయ్య, జ్వాల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ

(మావోయిస్ట్) సంస్థకు చెందిన కేంద్ర కమిటీ సభ్యుడు (సిసిఎం) మరియు ఒడిశా రాష్ట్ర కమిటీ ఇన్‌చార్జ్ గణేష్ ఉయికేగా గుర్తించారు. గణేష్ ఉయికే, సుమారు 69 సంవత్సరాల వయస్సులో, రూప, రాజేష్ తివారీ, చాము, పక్కా హనుమంతు, గణేశన్న మరియు సోమరుతో సహా అనేక మారుపేర్లు కూడా ఉన్నాయని, ఇతను తెలంగాణ రాష్ట్రం, నల్గొండ జిల్లా, చెందూరు మండలంలోని పుల్లెమాల గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు..గణేష్ ఉయికే మావోయిస్టు సంస్థలో సీనియర్ మరియు చురుకైన కేడర్, 1988 నుండి దండకారణ్య ప్రాంతంలో చురుకుగా ఉన్నాడని, అతను జగదల్పూర్‌లో సిటీ ఆర్గనైజర్‌గా (19881998), వెస్ట్ బస్తర్ డివిజనల్ కమిటీ కార్యదర్శిగా (1998 2006) మరియు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడిగా (2006 నుండి) పనిచేశాడని, గణేష్ ఉయికే ఒక కఠినమైన మావోయిస్టు క్యాడర్, ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా మరియు బీజాపూర్ జిల్లాల్లో అతనిపై 16 క్రిమినల్ కేసులు నమోదయ్యాయని,. అతని నేర చరిత్రకు సంబంధించిన వివరణాత్మక సమాచారాన్ని సంకలనం చేస్తున్నారని, గణేష్ ఉయికే అనేక నేరాలలో పాల్గొన్నాడని, వాటిలో 2014లో సుక్మా జిల్లాలోని టోంగ్పాల్ ప్రాంతంలోని తెహ్క్వారాలో ఒక పోలీసు బృందంపై సాయుధ దాడి జరిగిందని, ఈ దాడిలో 15 మంది పోలీసు సిబ్బంది అమరులయ్యారని అతని నేర కార్యకలాపాలలో పౌరుల హత్యలు, హత్య, హత్యాయత్నం, కిడ్నాప్, పోలీసు దళాలపై సాయుధ దాడులు మరియు ఆయుధాలు మరియు పేలుడు పదార్థాలను చట్టవిరుద్ధంగా ఉపయోగించడం మరియు స్వాధీనం చేసుకోవడం ఉన్నాయని పోలీస్ శాఖ నివేదికలు వెల్లడిస్తున్నాయి. మరణించిన మిగిలిన ముగ్గురు మావోయిస్టు కార్యకర్తల గుర్తింపును ఒడిశా పోలీసులు నిర్ధారిస్తుం డగా... గణేష్ ఉయికే నిష్క్రియాత్మకత ఒడిశాలోని మావోయిస్టు నాయకత్వ నిర్మాణానికి, ముఖ్యంగా ఒడిశా రాష్ట్ర కమిటీకి పెద్ద దెబ్బ అని బస్తర్ రేంజ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సుందర్‌రాజ్ పలింగం పేర్కొన్నారు. ఇది ఒడిశా మరియు పరిసర ప్రాంతాలలో మావోయిస్టు కమాండ్, నియంత్రణ మరియు సమన్వయ సామర్థ్యాలను తీవ్రంగా బలహీనపరుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇది సమన్వయ చర్య యొక్క ప్రభావాన్ని ప్రదర్శిస్తుంది మరియు వామపక్ష తీవ్రవాదాన్ని నిర్మూలించడానికి ప్రభుత్వం యొక్క నిరంతర నిబద్ధతను పునరుద్ఘాటిస్తుందని వెల్లడించారు. ప్రస్తుత పరిస్థితుల్లో, మిగిలిన మావోయిస్టు కార్యకర్తలకు హింస మార్గాన్ని విడిచిపెట్టి, సామాజిక ప్రధాన స్రవంతిలోకి తిరిగి వచ్చి, ప్రశాంతమైన మరియు అర్థవంతమైన జీవితాన్ని గడపడం తప్ప మరో ఆచరణీయమైన మార్గం లేదని బస్తర్ రేంజ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అన్నారు.

# యేసుక్రీస్తు భోదనలు సర్వమానవాళికి ఆచరణీయం

## కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

## చర్చీలను సందర్శించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన నేతలు

**కొత్తగూడెం, డిసెంబర్ 25 ప్రభాతవార్త:**



అహింసా, నీతి, సత్యం, ధర్మ గుణాలతో జీవించాలనే యేసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆచరణీయమని కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, అన్నారు. యేసుక్రీస్తు జన్మదినం క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని గురువారం కొత్తగూడెం పట్టణం, పరిసర గ్రామాల్లోని పలు చర్చిల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. క్రిస్మస్ కేకును కట్ చేసి క్రైస్తవ సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని క్రైస్తవ కుటుంబాలనుద్దేశించి మాట్లాడారు. సర్వమతాలు మంచినే బోధిస్తాయని, అన్ని మతాల గమ్యం సమాజంలో శాంతిని నెలకొల్పడం, మానవ సంబంధాలను మెరుగుపర్చడమేనన్నారు. పండుగ సందర్భంగా క్రైస్తవ కుటుంబాలు పేదలకు తమవంతు సహకారం అందించి పండుగ ఉత్సవాల్లో భాగస్వామ్యం చేయడం, కులమతాలకతీతంగా అందరికి చర్చిలకు ఆహ్వానించి మతసామరస్యాన్ని చాటడం అభినందనీయమని ఇలాంటి ఆచారాన్ని భవిష్యత్తులో కొనసాగించాలని కోరారు. సమాజంలో శాంతిని నెలకొల్పేందుకు దోహదపడుతున్న చర్చిల అభివృద్ధికి సహకరిస్తానని, చర్చిల పాస్టర్ల సంక్షేమకోసం ప్రత్యేక సంక్షేమ పథకాలు ప్రకటించి అమలు చేయాలని సూచించారు. ఉత్సవాలకు ఆహ్వానించిన చర్చికమిటీ సభ్యులకు ఆయన అభినందనలు తెలిపారు. కూనంనేని వెంట సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు జి వీరస్వామి, దుర్గారాసి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, చర్చి కమిటీ సభ్యులు వున్నారు.

## పరశురామ అవతారంలో ఆశీర్వదించిన భద్రాద్రి రామయ్య

ఆశీర్వదించారు. మొదటగా అర్చకస్వాములు ఉత్సవమూర్తిని అలంకరించి ప్రత్యేక పల్లకీలో బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం శ్రీస్వామి వారిని ఊరేగింపుగా దేవస్థాన దక్షిణ ద్వారం గుండా మెట్ల నుంచి బయటకు తీసుకుని వచ్చి దేవస్థాన పురవీధులలో మేళతాళాలు, వేదమంత్రాల నడుమ ఊరేగించారు. ఊరేగింపుగా బయలుదేరిన శ్రీస్వామి వారికి దేవస్థాన కార్యనిర్వహణాధికారి కే. దామోదర్ రావు కొబ్బరికాయతో దిష్టితీశారు. అదేవిధంగా ఊరేగింపులో భక్తజనం శ్రీస్వామి వారికి హారతులు పట్టి, పుష్పఫలాలు నివేదించి కొబ్బరికాయలు కొట్టి నీరాజనం పలికారు. రామయ్య తిరిగే రోడ్లన్ని కలాపు చల్లి రంగురంగుల ముగ్గులను వేశారు. భక్తులు బాణాసంచాలు కాల్చి ఘనస్వాగతం పలికారు. స్వామి వారి ముందు మహిళా బృందం చేసిన కోలాట నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఊరేగింపు అనంతరం శ్రీస్వామి వారిని మిథిలాస్టేడియంలో భక్తుల దర్శనార్థం ఆశీనులను చేశారు. అర్చకస్వాములు స్వామి వారికి నైవేద్యంసమర్పించిన అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు భక్తులకు పరశురామవతారం విశిష్టతను వివరించారు. దేవతల సర్వసంపదలను తన స్వాధీనం చేసుకున్న రాక్షణ రాజైన బలిచక్రవర్తి దగ్గరికి శ్రీహరి వామనరూపంలో వెళ్ళి మూడు అడుగులు దానంగా స్వీకరించి, ఒక అడుగుతో భూమిని, రెండవ అడుగుతో దశ మహాత్స ఆకాశాన్ని, మూడవ అడుగుతో త్రివిక్రముడై అవతారాన్ని బలితలపై మోపాడు. ఈ దర్శించడం వలన గురుగ్రహ బాధలు తొలగుతాయని వేదపండితులు వెల్లడించారు. అనంతరం సాయంత్రం వేళ స్వామి వారికి తిరువీధి సేవా కార్యక్రమాన్ని నిర్వహించి దేవస్థాన ప్రాంగణానికి తీసుకుని వెళ్ళారు. కాగా స్వామి వారి అలంకార సేవలో కార్యనిర్వహణాధికారి స్థానికులకు అవకాశం కల్పించగా గురువారం వామనావతార భద్రాచలం పట్టణంలోని లాడ్జ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొని పులకరించిపోయారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కురిచేటి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఇటువంటి సేవా భాగ్యం కలగడం మా పూర్వజన్మ సుకృతమని వెల్లడించారు.

### నేడు నిజరూపంలో స్వామి వారి దర్శనం

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారు శ్రీమహావిష్ణువు అవతారాలలో ఏడవ అవతారమైన భక్తులకు దర్శనమివ్వనున్నారు. లోకకంటకులైన రావణ కుంభకర్ణాది రాక్షసులను సంహరించడానికై దశరథుని కుమారునిగా శ్రీమన్నారాయణుడు ధరించిన అవతారం శ్రీరామావతారం . వ్యక్తిగత సౌఖ్యాలకన్నా ధర్మాచరణయే ఉత్తమమైనదని అదే శాశ్వతమైనదని భావించి, పరిపూర్ణమైన మానవుడు ఎలా ఉండాలో ఆచరించి చూపించిన ఆదర్శపురుషుడు, మర్యాదా పురుషోత్తముడు, మూర్తీభవించిన ధర్మస్వరూపుడు శ్రీరామచంద్రుడు. సూర్య గ్రహ బాధలున్నవారు రామావతారాన్ని దర్శించడం వలన ఆ బాధల నుండి విముక్తిని పొందుతారని వేద పండితుల ఉవాచ.